వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 22, డిసెంబర్ , 2023
16 పేజీలు



## యస్‌డిఎఫ్ నిధుల ద్వారా పూర్తయిన భవనాలను వాడకంలోకి తేవాలి..



జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా 16లో..

## సాంకేతిక చిక్కుల్లో అన్నదాతలు విలవిల



2 లో..



- జమకు నోచుకోకుండానే తిరిగి వెళ్ళిన కోట్లాది రూపాలు
- దాటవేత ధోరణి అవలంభిస్తున్న బ్యాంకులు
- నయా సర్కార్‌పై ఆశలు పెంచుకున్న కర్షకులు

నర్సంపేట, ప్రభాతవార్త : సాంకేతిక చిక్కుల్లో చిక్కి అన్నదాతలు విలవిలలాడుతున్నారు. ఫలితంగా రుణమాఫీ నిధుల సాయం పొందకుండా పోతున్నారు. ఇదిలా ఉండగా గతంలో పంట రుణాలు పొందిన రైతుల సేవింగ్ ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమ చేస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. కాగా ప్రస్తుతం రుణమాఫీ నిధులను పంట రుణాలు పొందిన రైతులు అప్పు ఖాతాల్లో నేరుగా జమ చేసేలా నిబంధనలు ఉండడంతో తీవ్ర గందరగోళానికి దారి తీస్తుంది.

## సింగరేణిలో ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్







భూపాలపల్లి, ప్రభాతవార్త : సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించుటకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు గురువారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సింగరేణి యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



2 లో..

## పొన్న స్వామి మందుల మోజులో రైతాంగం..!



2 లో..

- లక్షలాది ఫెస్టిసైడ్స్ మందులు కొనుగోలు
- వ్యవసాయ శాఖ అధికారుల అడ్రస్ గల్లంతు
- అవగాహన లేమితో పంటలకు తీవ్ర నష్టం

చిట్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త:
గడువు దాటిపోయిన పురుగుమందులను కలిపి నాణ్యమైన పురుగుమందులుగా చలామణి అవుతున్న హైదరాబాద్ నగరానికి చెందిన పొన్న స్వామి పురుగుమందుల విక్రయాలు నానాటికి పెరిగిపోతున్నాయి. పొన్న స్వామి మోజులో పడి రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## పల్లెప్రగతి నివేదికపై అడిషనల్ కలెక్టర్ సమీక్ష



జిల్లా అధనపు కలెక్టర్ శ్రీజా 16లో..

ఏటూర్‌నాగారం,ప్రభాతవార్త: స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పల్లె ప్రగతి నివేధిక సమీక్ష సమావేశం ఏటూర్‌నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపూర్ ఐదు మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శ్రీజా హాజరై మాట్లాడుతూ

## ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

నగర మేయర్ గుండు సుధారాణి..
కేక్‌కట్ చేసిన మేయర్, కమిషనర్



9లో..

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

గ్రంధాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్



16లో..

ప్రభాతవార్త- సుబేదారి: యువత అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజిజ్‌ఖాన్ తెలిపారు. హన్మకొండ జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా యువజన

# సాంకేతిక చిక్కుల్లో అన్నదాతలు విలవిల

మొదటి పేజీ తరువాయి

ఫలితంగా వచ్చిన రుణమాఫీ నిధులు పొందడానికి అన్నదాతలు హరిగోసలు పడుతున్నారు. గతంలో పంట రుణాలు పొంది ప్రభుత్వం నిర్దేశించిన రుణమాఫీ జాబితాలో పేర్లు ఉండి తమ కుటుంబాల నిమిత్తం పంట రుణాలు తిరిగి చెల్లించిన రైతులు ఖాతాలో తిరిగి రుణమాఫీ నిధులు జమ చేసేలా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆచరణలో మాత్రం బ్యాంకుల్లో పంట రుణాలు పొంది ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో పేర్లు ఉండి కుటుంబ అవసరాల నిమిత్తం సదరు పంటలు రుణాలను తిరిగి బ్యాంకుల్లో చెల్లించి పట్టదారు పాసు పుస్తకాలు పొందిన రైతులకు, మాఫీ నిధులు చెల్లిందానికి బ్యాంకర్లు సవా లక్ష కొర్రీలు పెడుతున్నారు. ఒక దశలో మీరు తీసుకున్న రుణం తిరిగి చెల్లించడంతో లోనన ఎకౌంట్ క్లోజ్ చేయడం జరిగిందని, ఫలితంగా సదరు నిధులు తిరిగి ప్రభుత్వానికి వెళ్ళినట్లు బ్యాంకర్లు తేల్చి చెప్పుతుండడంతో పలువురు రైతులునెత్తినోరు బాదుకుంటున్నారు. పంట రుణాలు చెల్లించిన ఏ ఒక్క రైతుకు రుణమాఫీ నిధులు తిరిగి చెల్లించిన దాఖలాలు లేవు. గడిచిన ఐదేళ్లలో రుణమాఫీ జాబితాలో పేర్లు ఉన్న అనేక మంది రైతులు క్రాఫ్ట్ లోన్లను రెన్యువల్ చేసుకున్నారు. ఇలా తరుచూ అప్పు ఖాతాలు మారినందన అనేక మంది రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు జమకు నోచుకోకుండానే ట్రెజరీకి కోట్లాది రూపాయలు తిరిగి వెళ్ళిన సంఘటనలు జిల్లాలో కోకొల్లాలుగా ఉన్నారు. వాస్తవంగా 2018 డిశంబర్ 11 లోపు రూ.1లక్ష పంట రుణాలు పొందిన రైతుల అప్పు ఖాతా వివరాలు ప్రభుత్వానికి నివేదిక రూపంలో బ్యాంకర్లు పంపించారు ఇలా ప్రభుత్వానికి నివేదికలు పంపించే సందర్భంలో ఒక అప్పు ఖాతాలు, ప్రస్తుతం బ్యాంకులో రైతులు కొనసాగిస్తున్న అప్పు ఖాతాలో మరోలా ఉండడంతో అనేక గందరగోళ పరిస్థితులకు దారి తీస్తున్నాయి. అప్పుల ఖాతాలు మారడం, పంట రుణాలు పొందిన సందర్భంలో ఉన్న ఖాతాలు క్లోజ్ కావడం, పైగా అప్పు పొందిన ఖాతాలు జమకు నోచుకోకుండా కోట్లాది రూపాయలు తిరిగి ట్రెజరీకి వెళ్తుండడంతో ప్రభుత్వం నుండి సాయం పొందుదాం అనుకున్న కర్షకులకు తీవ్ర నిరాశే ఎదురవుతుంది. కరోనా వైరస్ నేపథ్యంలో నిధులు లేమీ ఏర్పడడంతో రుణమాఫీ నిధులకు కొంత జాప్యం ఏర్పడిన మాట వాస్తవమేనని ప్రభుత్వ వర్గాలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏకకాలంలో రూ.1లక్షలోపు పంట రుణాలు పొందిన రైతుల జాబితాల మేరకు ఆగష్టు 3న రుణమాఫీ నిధులను విడుల చేసింది. 2018 డిశంబర్ 11 లోపు పంట రుణాలు పొందిన రైతులు తిరిగి చెల్లించకపోవడంతో ప్రభుత్వం ప్రతి సీజన్‌లో పెట్టుబడి సాయం కోసం విడుదల చేసే రైతు బంధు నిధులను సైతం రైతులు తిరిగి పొందకుండా సదరు బ్యాంకర్లు ఖాతాలను ఫ్రీజింగ్ పెట్టి పంట రుణాలను దారి మళ్ళించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇలా రైతులు పొందిన పంట రుణాలకు సరిపోయే నగదు వరకు ఖాతాలను ఫ్రీజ్ చేసిన బ్యాంకులు కనీసం రైతులకు సమాచారం ఇచ్చిన దాఖలాలు సైతం లేవు. కాగా వ్యవసాయ రైతాంగానికి చేయూత నివ్వాలనే బృహత్కర లక్ష్యంతో రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ఖజానాలో నిధులు లేమీ కొట్టుమిట్టాడుతున్న ఇచ్చిన మాట నిలబెట్టుకుని వ్యవసాయ రైతాంగానికి చేయూత ఇవ్వాలనే ఆకాంక్షతో మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు తక్షణమే రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు రుణ మాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు నిధులను బ్యాంకర్ల వారీగా విడుదల చేసింది. ఇదిలా ఉంటే డిశంబర్ 11, 2018లోపు రూ.1 లక్ష పంట రుణాలు పొంది తిరిగి చెల్లించని రైతుల ఖాతాల్లో లక్ష రూపా యల రుణమాఫీ నిధులను జమ చేస్తున్నట్లు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. మూతబడిన ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.1లక్ష లోపు రుణమాఫీ డబ్బులు జమ అయ్యి సాంకేతికపర చిక్కులతో నేరుగా రైతులకు చేరట్లేదు. కొందరికి మూతబడిన ఖాతాల్లో డబ్బులు జమై నిధులు తిరిగి వెళ్ళిపోతుండగా ఇంకొందరికి డబ్బులొచ్చినట్లు సందేశాలొచ్చినా ఖాతాల్లో జమ కావట్లేదు. కొందరికి ఒకటి కంటే ఎక్కువ ఖాతాల్లో బకాయి లున్నాయని, మరికొందరికి ఫ్రీజ్ అయ్యాయని, ఇలా బ్యాంకర్లు అనేక కారణాలు చెబుతున్నారు. కొన్ని బ్యాంకులు మాఫీ డబ్బులు పాత బకాయిల కింద జమ చేసుకుని మిగిలిన డబ్బులే చేతికిస్తున్నారు. 2018 నాటికి రూ.1లక్ష లోపు పంట రుణం ఉన్న కొందరికి మాఫీ అమలు కాలేదు. సరైన అవగాహన, సమాచారం లేక అన్నదాతలు గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో మాదిరిగానే రుణమాఫీ నిధులను పంట రుణాలు పొందిన రైతులు సేవింగ్ ఖాతాలో జమ చేసి అన్నదాతలను అక్కన చేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా నయా సర్కార్ రుణమాఫీపై స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ చేసి బ్యాంకర్లు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా తమను అక్కున ్చేర్చుకుంటుందని పలువురు అన్నదాలు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు.

# కృష్ణావతారంలో ఆశీర్వదించిన భద్రాద్రి రామయ్య

**-భక్తి పారవశ్యంతో ఉప్పొంగిపోయిన భక్తజనం**

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి గురువారం దశవతారాలలోని 9వ అవతారమైన శ్రీకృష్ణవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాదికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగు రంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి కృష్ణవతారం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ..దేవకీ వసుదేవలకు అష్టమ సంతానంగా జన్మించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. చంద్రగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని భక్తులకు వివరించారు. కృష్ణవతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీస్వామి తిరువీధి సేవ ద్వారా భక్తులందరికి దర్శనమిస్తూ దేవస్థాన పురవీధులలో తిరిగి దేవస్థానంలోకి చేరుకున్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా కార్యక్రమంలో దేవస్థాన అధికారులు భవాని రామకృష్ణ, లింగాల సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు.

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం మిథిలా స్టేడియంలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు నాగార్జునసాగర్‌కు చెందిన సీ.హెచ్.నారాయణ ఆధ్వర్యంలో భీష్మ ప్రతిజ్ఞ - హరికథను వినిపించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 5.30 గంటల వరకు భద్రాచలంకు చెందిన జయమాధురి కూచిపూడి నాట్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. 5.30 గంటల 6 గంటల వరకు కరీంనగర్‌కు చెందిన శారద సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో సంగీత కచేరి, 6 గంటల నుండి 6.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన కాందూరి అర్చన, హిమాంశి బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 6.30 గంటల నుండి 7 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన డా.సుందరవల్లి ఆధ్వర్యంలో సంగీత కచేరి, 7 గంటల నుండి 7.30 వరకు కొత్తగూడెంకు చెందిన సీతాలక్ష్మిప్రసాద్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన, 7.30 నుండి 8 గంటల వరకు ఖమ్మంకు చెందిన కౌటూరి గాయత్రి బృందం ఆధ్వర్యంలో సంగీతం కార్యక్రమం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# పొన్ను స్వామి మందుల మోజులో రైతాంగం..!

మొదటి పేజీ తరువాయి

కనీసం రైతాంగానికి వ్యవసాయ క్షేత్రం ద్వారా అవగాహన కల్పించకపోవడం వల్ల రైతులు అతని మోజులో పడి విచ్చలవిడిగా పంటలకు నకిలి పురుగు మందులను పిచికారి చేస్తూ తీవ్రంగా నష్టపోతున్నారని ఫెస్టిసైడ్స్ యాజమానులు విమర్శలు గుప్పిస్తున్నారు. వివరాల్లోకి వెలితే...పొన్ను స్వామి అనే వ్యాపారి హైదరాబాద్ కేంద్రంగా గడువు దాటిన ఫెస్టిసైడ్స్ మందులను కొనుగోలు చేసి దానికి ఆముదం నూనెలను తయారు చేసి ఫెస్టిసైడ్స్ మందులను పత్తి, మిరప తోటల క్రిమిసింహారక మందులు తయారు చేస్తున్నట్లుగా ప్రచారం ముమ్మరం చేశారు. ఇలాంటి మందుల తయారికీ అప్పటి ప్రభుత్వం సైతం అతనికి అండగా నిలచిందనే ఆరోపణలు ఉన్నాయి, తొలుత కొంతమంది రైతులను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారిని మచ్చిక చేసుకొని అతి తక్కువ ధరలకు ఫెస్టిసైడ్స్ మందులను విక్రయిస్తున్నట్లుగా ప్రచారం ప్రారంభించినట్లు తెలిసింది. అనంతరం రెండు రాష్ట్రాల నుండి పురుగుమందుల కోసం హైదరాబాద్‌కు పరుగెత్తి రైతులు మందుల విక్రయాలను కొనుగోలు చేసి పంటలకు నిత్యం వాడుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పొన్ను స్వామి పురుగుమందుల విషయం వ్యవసాయ శాఖ అధికారులకు తెలిసినప్పటికీ రైతులకు ఎలాంటి అవగాహన కల్పించకపోవడం విమర్శలకు తావిస్తోంది. పంటలపై అవగాహన కల్పించాల్సిన అధికారులు మండలంలో అందుబాటులో లేకపోవడం వల్లనే రైతాంగం పొన్ను స్వామి మోజులో పడినట్లు సమాచారం. నిత్యం ఫర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ షాపులను తనిఖీ చేయాల్సిన అధికారులు నామమాత్రపు దాడులు జరిపి యాజమానుల నుండి లంచాలు పుచ్చుకుంటున్నట్లు ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. అయితే హైదరాబాద్ కేంద్రంగా నడిచే పొన్ను స్వామి అక్రమదందా ఇటీవల జిల్లాలోని చెల్పూర్, ములుగు జిల్లా వాజేడు ప్రాంతానికి తాకినట్లుగా తెలుస్తుంది. రైతంగానికి అందుబాటులో ఉండే విధంగా, అక్రమ మార్గమే ధ్యేయంగా పొన్ను స్వామి అక్రమ వ్యవహారం రెండు రాష్ట్రాల ప్రాంతాల్లోని సమీప జిల్లాలకు పాకినట్లు తెలుస్తోంది. జిల్లా, మండలాల వ్యవసాయ శాఖ అధికారులు ఆయా ఫెస్టిసైడ్స్ షాపులను సీజ్ చేయకుండా వారి నుండి ముడుపులు తీసుకుంటున్నట్లుగా విమర్శలు ఉన్నాయి. ఈవిషయమై సంబంధిత శాఖ అధికారులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

# సింగరేణిలో ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

సింగరేణిలో ఎన్నికల నిర్వహణ ఈనెల 27 నుండి వాయిదా వేయాలని కోర్టును ఆశ్రయించారు. దీంతో గురువారం వాదనలు విన్న హైకోర్టు న్యాయస్థానం యధాతదంగా సింగరేణిలో ఈనెల 27న ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు ఎన్నికల విషయంలో కార్మిక సంఘాలు సందిగ్ధంలో ఉండగా ఎన్నికల విషయంలో హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటంతో ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. సింగరేణిలో ఎన్నికలు యధాతదంగా నిర్వహించాలని ఐఎన్‌టియుసి కోరుతుందని, హైకోర్టు తీర్పు మేరకు ఎన్నికలకు ఐఎన్‌టియుసి సిద్ధంగా ఉందని భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య వెల్లడించారు.

# దీన స్థితిలో వృద్ధ దంపతులు

**పాల్వంచ రూరల్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:**

జిల్లాలోని పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామానికి చెందిన పత్తిపాటి సత్యం, మాణిక్యమ్మ వృద్ధ దంపతుల ధీనస్థితి అంతా ఇంతా కాదు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు వదిలేసాడు. కడుపున పుట్టిన కొడుకు పట్టించుకోకపోవడంతో వృద్ధ దంపతులు కుమిలిపోయారు. ఎలాగోలా కాలాన్ని గడుపుతున్న క్రమంలో ఆ ఇంటి వృద్ధురాలు కిందపడి తుంటి ఎముక విరిగింది. అప్పటి నుంచి భార్యకు సతనయం బాగోగులు చూస్తున్నాడు. ప్రభుత్వం ఇచ్చే 12 కేజీల బియ్యం, రూ.2 వేల పింఛన్‌తో కుటుంబాన్ని నడిపిస్తున్నారు. ఇది చూసిన గ్రామ సర్పంచ్ దంపతులు చలించి చిన్నచిన్న ఖర్చులకు సహాయం చేశారు. అయినా కానీ ఆ సాయం ఎటూ సరిపోకపోవడంతో సర్పంచి భర్త నిమ్మల రాంబాబు సోషల్ మీడియా ద్వారా వీరి దీనస్థితిని తెలియజేశారు. అయినా కానీ ఎవరూ స్పందించకపోవడంతో ఈ దంపతుల పరిస్థితి చాలా దీనావస్థలో జారిపోయింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ... ఇది చూసిన వారెవరైనా దాతలుంటే స్పందించి వృద్ధ దంపతులను ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చొరవ చూపు వీరిని ఆదుకోవాలని వేడుకున్నారు.

## వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**పాల్వంచ, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:**

ధనుర్మాస వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా శనివారం వైకుంఠ ముక్కోటి ఏకాదశి వేడుకలు, జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం విశేషాలు అర్చన, అభిషేకాలు, 108 సార్లు హుమాన్ ఛాలీసా పారాయణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జనవరి 9వ తేదీన దీపోత్సవం, మంగళశాసనం, 12వ తేదీన ప్రతిష్టమైన ఉత్సవం 108 గంగాలతో దివ్య పాశం, నివేదన తీర్ధ గోష్టి, 14వ తేదీన భోగి పండుగ, తిరునక్షత్రం గోదా అమ్మవారికి శ్రీ అమ్మవారి కల్యాణం, 15వ తేదీన శ్రీరామ పట్టాభిషేకం సోమవారం మకర సంక్రాంతి, 16వ తేదీన విష్ణు నామ సంయుక్త పారాయణం అధ్యనోత్సవం ప్రారంభం, ఉత్సవ ప్రారంభం ప్రతీ రోజు ప్రత్యేక పూజ లు ఉంటాయని ప్రధాన అర్చకులు శేషాచార్యులు, నడదూర్ మురళీ కృష్ణ మాచార్యులు, సాతలూరి వెంకటాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేవిధంగా చేయాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా. ప్రకాష్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను తనిఖీ చేశారు. ఫార్మసిస్టు గది ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వంద శాతం కాన్పులు అయ్యేల చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాదులపై అవగాహన పరిచేవిధంగా చేయాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. కరోనా వైరస్‌పై తగు జాగ్రత్తలు పాటించాల న్నారు. ముఖానికి మాస్కులు పెట్టుకోవాల న్నారు. వ్యక్తికి దూరం పాటించాలన్నారు. ఒకరినొకరు కరచాలం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు, మంజుల, ఫార్మసిస్టు రమణ సిబ్బంది పాల్గొన్నారు.

## అనాథ వృద్దులకు నిత్యవసర సరుకుల పంపిణీ




దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
అనాథ వృద్దుల ఆదరణ దినోత్సవం సందర్భంగా గంగదేవిపల్లి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో అనాథ వృద్దులకు నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, ట్రంక్ పెట్టెలు, దుస్తువులు పంపిణి కార్యక్రమంలో పాలుగొన్న తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్, గంగదేవిపల్లి గ్రామ సర్పంచ్ గోనె మల్లారెడ్డి ముఖ్య అతిథు లుగా ప్రోగ్రాం ఆఫీసర్ లత్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట, పోనకల్, నాచినపల్లి, గిర్నిబావి, వెంకటాపురం, దుగ్గొండి, బిక్కాజిపల్లి గ్రామాల నుంచి వచ్చిన అనాథల వృద్దులకు కొత్త బట్టలు పంపిణీ చేసి వారికి ఆర్థికంగా కూడా బాలవికాస సేవా సంస్థ వారి వారి ద్వారా సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రబ్యాంక్ గీసుగొండ శాఖ అధికారులు స్వప్న, సాగర్, బాలవికాస కోఆర్డినేటర్ శ్రీదేవి, రజిత, దేవేంద్ర, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నుండి మేడారంకు ప్రత్యేక బస్సులు



ప్రభాతవార్త- బాలసముద్రం:
సమ్మక్క సారలమ్మల దర్శనార్థం మేడారంకి ప్రత్యేక బస్సులు నడుస్తున్నట్లు వరంగల్ డిపో మేనేజర్ జి.సురేష్ ప్రభాతవార్తతో తెలియజే శారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లా డుతూ రెగ్యూలర్గా మేడారంకి నాలుగు ట్రిప్పులు ప్రతి రోజు నడుపుతున్నామని వాటికి తోడు అదనంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. గత వారం రెగ్యూలర్ సర్వీసులతో పాటు అదనంగా 20 ట్రిప్పులు నడిపామని తెలిపారు. ఎక్కువగా బుధ, ఆదివారాలతో పాటు హాలిడేస్‌లలో ప్రయా ణికులకు సౌకర్యార్థం అధిక ట్రిప్పులు వేస్తామని తెలిపారు. వచ్చే వారం నుండి మరింత రద్దీ పెరిగే అవకాశం ఉందని పెరిగే రద్దీకి అనుగుణంగా బస్సులు వేయడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సమ్మక్క సారలమ్మ దర్శనానికి వెళ్లే భక్తులందరు ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## మహిళ సంఘాలను సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
భీమదేవరపల్లి మహిళా పొదుపు సంఘాలను వ్యవసాయ విద్యార్థులు సందర్శించారు. గురువారం ఏపీఎం దేవానంద్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంస్థ కళాశాల విద్యార్థులు మండలంలోని మహిళా సంఘాల సందర్శించి మహిళా సంఘాల ఏర్పాటు పొదుపులు అప్పు చెల్లించుట ఆలయ అభివృద్ధి సమాజంలో సేవ కార్యక్రమంలో పాల్గొన్న గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు లావణ్య, అధ్యాపకురాలు సౌజన్య, మహిళా సంఘాల కార్యదర్శి, కోశాధికారి రేవతి, సీసీలు సదానందం, బాలసుందర్, కరుణాకర్, సతీష్, నాగమణి, అకౌంటెంట్ సంధ్య, ఆపరేటర్ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:
ఇటీవల పార్లమెంట్‌లో అధికార పార్టీని ప్రశ్నించే ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసి తన అనుకూల విధాన నిర్ణయాలను అమలు చేసుకుంటుంది.దీనికి నిరసనగా ఇండియా కూటమి పిలుపుమేరకు శుక్రవారం ఉదయం 11 గంటలకు హన్మకొండలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెలపల్లి శ్రీనివాస్ రావు హాజరవుతున్నారు.జిల్లా పార్టీ నాయకత్వం ప్రజాసంఘాల బాధ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చా న్ని అందజేశారు. ఈ సంద ర్భంగా నాయకులు ఎమ్మెల్యే దొంతికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, బేతి భరత్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో మినీ క్రిస్మస్ వేడుకలు



చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త
చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాల యంలో గురు వారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రైస్తవ ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యేసు ప్రభు చెప్పిన శాంతి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. తోటి వారిపట్ల ప్రేమ, అప్యాయత కలిగి ఉండి ఆపదలో ఉన్నవారికి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, అరులయ్య, విష్ణు, కందిక నవీన్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు సూరిపల్లి జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ఎంపిక



నెక్కొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త
అసిఫాబాద్ జిల్లాలో డిసెంబర్ 21 నుంచి 23 వరకు జరుగు రాష్ట్ర స్థాయి ఖోఖోపోటీలకు జడ్పిహెచ్ఎస్ సూరి పల్లిలో 8వ తరగతి చదువుతున్న మూడు జానకి, ముక్క శివాని, శీలం త్రినేష్‌లు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు సూరిపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మా స్టర్ బత్తుల పరమేశ్వర్‌తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలో వరంగల్ జిల్లా బాలికల జట్టుకు జానకి కెప్టెన్‌గా అదేవిధంగా వరంగల్ జిల్లా బాలుర జట్టుకు శీలం త్రినేష్ కెప్టెన్‌లుగా ఎస్‌జిఎఫ్ఐ వరంగల్ జిల్లా సెక్రటరి బొబ్బిలి వెంకటరెడ్డి ఎంపిక చేశారని కోచ్‌కోట రాంబాబు తెలిపారు.


IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT: HANMAKONDA
O.S.NO.1203 OF 2023
BETWEEN:
ALLAM ANASUYA ...PLAINTIFF
AND
VUPPULA SUGUNA And another ...DEFENDANTS
D-1 Vuppula Suguna, W/o Late Vuppula Mallaiah, Aged about 64 years, Occ: Retd.Railway Employee, R/o H.No.58-4-19, Kadikonda Village, Kazipet Mandal, Hanmakonda District Presently R/o H.No.9-183, Ambedkar Nagar, Jawhar Nagar, Nagaram, Medchal-Malkajgiri District.
2. VUPPULA NARESH KUMAR, S/o Late Vuppula Mallaiah, Aged about 39 years, Occ: Private Employee, R/o H.No.58-4-19, Kadikonda Village, Kazipet Mandal, Hanmakonda District Presently R/o H.No.9-183, Ambedkar Nagar, Jawhar Nagar, Nagaram, Medchal-Malkajgiri District.
NOTICE
The Plaintiff had filed the above suit for Partition, Separate Possession with metes and bounds and declare the Registered Release Deed bearing No.24564/2022, Dated 29.09.2022 against you in respect of Open Plot and House to an extent of 271 sq.yds, situated at Kadipikonda Village, Kazipet Mandal, Hanmakonda District and bounded on North: 12 Feet Wide Road, South: House of Vuppula Mallaiah, East: 25 Feet Wide Road, West: House of Md.Irfan. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 27.12.2023 at 10.30 am and therefore you may appear before the Hon'ble Court either personally or through your authorised counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Sd/- RAPOLU BHASKAR
Advocate
H.No.16-2-740/7, Road No.1, Kalyan Nagar, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad-500 060.
Phone: 9848498029, 9394642029




# క్రీడలతో మానసిక ఉల్లాసం..

-మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు

మహముత్తారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం కలిగి ఉత్సాహంగా పని చేయగలమని మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనులపై సమీక్షా సమావేశం అనంతరం మహముత్తారం తెలంగాణ



గ్రామీణ క్రీడా ప్రాంగణంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో కలిసి వాలీబాల్ ఆడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో రోజంతా వివిధ పనుల ఒత్తిడి కారణంగా అలసిపోతారని కావున గ్రామీణ క్రీడా ప్రాంగణంలో ప్రతి రోజూ సాయంత్రం యువకులను పోగు చేసి ఆటలు ఆడించి అలసట పోగొట్టుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాస్ రావు, ఏపిఓ మోరె కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది, పిఈటీ విజయలక్ష్మీ వాలీబాల్ ఆడించారు.

# గిరిజన హాస్టల్ స్థలానికి సరిహద్దులు నిర్ణయించాలి

కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

కేసముద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల హాస్టల్ నిర్మాణం కొరకు ప్రభుత్వం కేటాయించిన స్థలానికి సరిహద్దులు నిర్ణయించాలని పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ బొట్టు రమేష్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ శ్రవణ్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హాస్టల్‌కు ప్రభుత్వం 4.10 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, కాగా ఈ స్థలం ఆక్రమణకు గురవుతున్నదని ఆరోపించారు. గతంలో



నిర్మించిన ప్రహరిగోడను కూడ కొంతమంది అక్రమంగా కూల్చివేసి స్థలాన్ని ఆక్రమించుకుని గోడను నిర్మించారని ఈ విషయాన్ని తమ వినతిపత్రంలో పేర్కొన్నామని తెలిపారు. హాస్టల్‌కు కేటాయించిన స్థలాన్ని సర్వే జరిపించి హద్దులు ఏర్పాటు చేయాలని, స్థలం ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఈ స్థలాన్ని ఇప్పటివరకు ఆక్రమించిన విషయంపై విచారణ జరిపించి ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎంసి వైస్ చైర్మన్ అజ్మీర బాలు, కమిటి సభ్యుడు రవి ఉన్నారు.

# అనియత విద్య బోధకులకు ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలి

**సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించిన సమ్మిరెడ్డి**
**త్వరలో పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించిన సిఎం**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అనియత విద్యలో ఏలుగా పనిచేసిన బోధకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనియత విద్యా భోధకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేతిపల్లి సమ్మిరెడ్డి కోరారు.ఈ మేరకు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు.ఇసాంర్భంగా సమ్మిరెడ్డి విద్యాశాఖ,ఇతర శాఖలలో రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, లైబ్రేరియన్, గురుకులాలు, అటెండర్ తదితర పోస్టులలో వయోపరిమితి లేకుండా ఉద్యోగ నియామకాలు చేసి కుటుంబాలను ఆదుకోవాలని సమ్మిరెడ్డి సిఎంను కోరారు. అనియత విద్య బోధకులుగా దాదాపు 25 ఏళ్ల నుంచి పనిచేస్తున్నట్లు వారు వెల్లడించారు.టెన్త్ ఇంటర్ డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు ఉన్నారని వారంతా కూడా అనియత విద్య బోధకులుగా తమ కుటుంబాలను పోషించు కున్నట్లు తెలిపారు. గతంలో అనియత విద్యాబోధకులకు వివిధ శాఖల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా తమకు న్యాయం చేయాలని కోరారు.ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కూడా అనియత విద్యాబోధకుల సంఘంనాయకులు కె.సమ్మిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా కలిసి తమకు న్యాయం చేయాలని విన్నవించారు.అనియత విద్యా బోధకుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది.ఇందుకు సంబంధించిన అంశాన్ని పరిశీలించాలని కూడా సంబంధిత సెక్షన్‌కు సిఎం ఆదేశించారని సమ్మిరెడ్డి తెలిపారు.2007లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిని ఈ విషయమై కలిసిన సందర్భంలో ప్రస్తుత రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ఉన్నారని వివరించారు.

# శాతవాహన విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

బుధవారం శాతవాహన విశ్వ విద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో స్థానిక జగిత్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు 4 స్థానాల్లో తమ ప్రతిభను కనబరిచారు.ఏ.కీర్తి 20 కిమీ రేస్‌వాక్ పందెంలో ప్రథమ స్థానంలో నిలిచింది.200 మీ.పరుగు పందెంలో ఎం.స్వాతికాంజలి తృతీయ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.గోలి శ్రీలత,ఫిజికల్ డైరెక్టర్ డా.హరీరామ్‌లావుడియా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రథమ స్థానంలో గెలుపొందిన ఎ.కీర్తి అంతర్ విశ్వవిద్యాలయాలకు జరిగే పోటీల్లో పాల్గొనుందని వారు తెలిపారు.ఈ విద్యార్థినుల ప్రతిభకు వైస్ ప్రిన్సిపల్,కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు అభినందించారు.

# క్రైస్తవ సోదరులకు గిఫ్ట్ ప్యాక్‌ల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముత్తారం మండలంలోని క్రైస్తవ సోదరులకు వచ్చిన గిఫ్ట్ ప్యాక్‌లను ముత్తారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల ప్రజాప్రతినిధులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, తహ శీల్దార్ రాజేశ్వరీ, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, మేడగోని సతీష్ గౌడ్, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి గీతారాణి తదితరులున్నారు.



# మూడు రోజుల్లో పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలి

-యంపిడిఓ పెద్ది ఆంజనేయులు




మహముత్తారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పంచాయతీ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆజనేయులు అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మూడు రోజులలో తమ శాఖకు సంబంధించిన పూర్తి సమాచారం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలని చెప్పారు. సమావేశానికి మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాస రావు, మండల వ్యవసాయాధికారి కల్వల సతీష్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సందీప్, పశు వైద్యాధికారి డాక్టర్ అభిషేక్, పిఆర్ ఏఈ సురేష్, ఆర్‌డబ్ల్యుయస్ ఏఈ సాయిరాం, గ్రిడ్ ఏఈ శ్రీకాంత్, ఐబి ఏఈ యాకయ్య, ఏపిఓ మోరె కుమారస్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మమత, భాగ్యలక్ష్మీ, ఐకెపి సీసీ మాధవి, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి



మల్యాల, ప్రభాత వార్త:

ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాల్సి ఉందని ధర్మ సమాజ్ పార్టీ మల్యాల మండల శాఖ నాయకులు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలతో కూడిన వినతి పత్రాన్ని వెంటనే అమలు చేయాలని కోరుతూ గురువారం మల్యాల తహశీల్దార్ మునీందర్ కి వినతి పత్రం అందజేశారు. బస్సులో మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని, నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తులకు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయకూడదని, ఉచిత ప్రయాణం ప్రభావం ఆటోకార్మికుల పై పడి తద్వారా ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నారని, ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు రూ. 3వేల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఉపేంద్ర, అజయ్, ప్రశాంత్, శివ, ప్రమోద్, ప్రణయ్ పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో భారత్ వికసిత్ సంకల్ప యాత్ర

-కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రదర్శన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం భారత్ వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అక్కపల్లి స్వరూప రాజనర్సింహరెడ్డి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# సైన్స్ ఫెయిర్‌లో ఏకశిల విద్యార్థుల ప్రతిభ

హసన్ పర్తి ప్రభాతవార్త:
వరంగల్‌లో నిర్వహించిన స్థాయి అటల్ టింకరింగ్ సైన్స్ ఎగ్జిబిట్స్ ఫెస్ట్ 2023-24 రాష్ట్ర స్థాయి పోటీల్లో ఏకశిలా పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన అయినవోలు మండలంలోని ఖమ్మం హైవేలో గల ఏకశిలా పాఠశాల సిబిఎస్ఈ, స్టేట్ సిలబస్ విద్యార్థులు సీనియర్ విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటు చేసిన అభి పాఠశాల చైర్మన్ డాక్టర్ గౌర తిరుపతిరెడ్డి హాజరై విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణంలో గాలి ఎలాగైతే వ్యాపించి ఉందో అదేవిధంగా మానవ జీవితంలో సైన్స్ అలా విస్తరించే ఉందని తెలిపారు. నేడు సైన్స్ టెక్నాలజీతో మానవ జీవితాలు ముడిపడి ఉన్నాయని, టెక్నాలజీ లేకుండా అభివృద్ధిని ఊహించలేమని గుర్తు చేశాడు. పూర్వకాలంలో ఎంతో మంది శాస్త్రవేత్తలు అనేక పరికరాలను కనుగోని భావితరాలకు బాటలు వేశారని, వారి బాటలో నడుస్తూ యువతరం టెక్నాలజీలో ఉన్నతంగా రాణించాలని విద్యార్థులకు సూచించాడు. ఆటోమేటిక్ ఛార్జింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ వెహికాల్స్ అనే థీమ్‌తో 9వ తరగతికి చెందిన డీ.సహస్ర, వి.సౌమ్య బహుమతులను సాధించారని తెలిపారు. విద్యార్థులకు సైన్స్ గైడ్ రమేష్



ఎంతో ప్రోత్సాహం ఇచ్చాడని తెలిపారు. అదేవిధంగా అరుణ్, రమేష్, నరసయ్య, నరేష్, అమర్నాథ్ తదితరులు అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులపై ఆశావాహుల ఎదురుచూపులు

## -బక్కా జడ్సన్,తోట పవన్‌లలో చిగురిస్తున్న ఆశలు

ప్రభాతవార్త-సుబేదారి:
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అది కారంలోకి రావడంతో వచ్చే సంవత్సరం 2024లో సంక్రాంతి పండుగ నాటికి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం భావిస్తుంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బక్కా జడ్సన్ మరియు తోట పవన్ తన యొక్క ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జడ్సన్ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల్లో చైతన్యాన్ని నింపాడు. మరొక అభ్యర్థి కాంగ్రెస్ యూత్ నాయకుడు తోట పవన్‌కు కూడా అవకాశాలు మెండుగా ఉన్నాయి కారణం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ప్రజల పక్షాన పోరాడారు. అదేవిధంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బలోపే తానికి ఎంతగానో కృషి చేశాడు. అలాగే ఆరు గ్యారంటీ పథకాలను పశ్చిమ నియోజకవర్గంలో ఇంటింటికి చేరే విధంగా డోర్ టు డోర్ కంపెనీ కూడా చేశారు. రేవంత్ రెడ్డి యొక్క పాదయాత్ర సమయంలో తోట పవన్‌ని బిఆర్ఎస్ కార్యకర్తల దాడిలో గాయాలపాల య్యాడు. ఈ క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే



రాజేందర్ రెడ్డి యొక్క ఆశీస్సులతో పాటు కాంగ్రెస్ పార్టీ యొక్క పెద్దల ఆశీస్సులు కూడా మెండుగా ఉన్నాయని కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల విశ్లేషించు కుంటున్నారు.

# జనవరి 12న ఛలో పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయండి

## -ఎస్ఎఫ్ఐ

ప్రభాతవార్త-సుబేదారి:
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జనవరి 12న ఢిల్లీలో జరగనున్న ఛలో పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం నగరంలో అశోక్ జంక్షన్ దగ్గర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో కలిసి ముట్టడిని విజయవంతం చేయాలని వాల్ పోస్టర్స్‌ను విద్యార్థుల చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ అందరికీ ఉచిత విద్య ఉపాధి కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్



ఎస్ఎఫ్ఐ మరియు ఇతర 16 లౌకిక విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ ప్రజలందరికీ ఉచిత విద్య ఉపాధి కల్పనకై ఛలో పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంతవరకు గడిచిన 10 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత తక్కువగా నిధులు కేటాయిస్తుందని ఆరోపించారు. నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అత్యంత ఎక్కువగా నిధులు కేటాయించాలని అలాగే ఈ సంవత్సర బడ్జెట్లో కనీసం 20 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం దేశ విద్య రంగానికి అత్యంత ప్రమాదకరమని అన్నారు. ఛలో పార్లమెంట్ మార్చ్‌ను మేధావులు ప్రజాస్వామిక వాదులు యువత విద్యార్థులు యావత్ ప్రజానీకం అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, కమిటీ సభ్యులు జస్వంత్, కార్తీక్, పవన్, చరణ్, సందీప్, రాజ్ కుమార్, ప్రవళిక, అనూష, మానస, వైష్ణవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు క్రిస్మస్ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు




ప్రభాతవార్త- బాలసముద్రం:
ఫ్రీ(ముందస్తు) క్రిస్మస్ వేడుకల నిర్వాహణకు ప్రభుత్వ పరంగా ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు బల్దియా అదనపు కమీషనర్ అనిసూర్ రషీద్ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో ముందస్తు క్రిస్మస్ వేడుకల నిర్వాహణకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వివిధ చర్చి ఫాస్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కమీషనర్, వేడుకల నిర్వాహణ బాధ్యులు పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఫ్రీ క్రిస్మస్ వేడుకల నోడల్ అధికారి డిప్యూటి కమీషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 23 ఫ్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గనైజింగ్ కమిటి ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ప్రభుత్వ పరంగా పేద క్రిస్టియన్లకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించడం జరిగిందని, సీసీ ఓసీ వారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వం సూచించిన ఆదేశాల మేరకు వేడుకలు ఘనంగా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.




## మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది వసంత ట్రస్ట్



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
ముల్కనూర్‌లో మృతుడి కుటుంబాన్ని పెద్ది వంసత ట్రస్ట్ వారు పరామర్శించారు. గురువారం పెద్ది వసంత మెమోరియల్ ట్రస్ట్ హనుమకొండ సభ్యుల ఆదేశానుసారం జిల్లా యాదవ సంఘం నాయకులు ఆదరి రవి ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన నంగునూరు చంద్రమౌళి కుటుంబాన్ని పరామర్శించి ట్రస్టు అండగా ఉంటుందని నిత్యవసర సరుకులతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు , డాక్టర్ యదులాపురం తిరుపతి, ముల్కనూర్ గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడి కందుల రాజు, శ్రీకాంత్, అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సహ ఉద్యోగ కుటుంబానికి ఆర్థిక సహాయం



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పని చేసిన సహ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం ఇటీవల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేసిన బుల్లి హరీష్ అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబాన్ని సహ ఉద్యోగులు పరామర్శించి 30వేల ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర వస్తువులు మండల సమితి అధ్యక్షులు చెరుకు సదానందం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల రాజమౌళి, అంకుస్వాలి కిరణ్, ఎస్‌డి నజీర్, కుల సమ్మయ్య, శ్రీకాంత్, రామకృష్ణ, సరిత, విజయలక్ష్మి, వనజ తదితరులు పాల్గొన్నారు.

## రేపు భారత్‌బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు

ప్రభాతవార్త- బాలసముద్రం:



మావోయి ఇస్టులు రేపు భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో భద్రాద్రి జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దీంతో పోలీసులు తెలంగాణ చత్తిస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టారు. దండ కారాణ్యాన్ని భద్రత బలగాలతో జల్లెడ పడుతున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రేపు ఇచ్చిన తాము ఇచ్చిన భారత్ బంద్ పిలుపుని విజయవంతం చేయాలంటూ కరపత్రాలను మావోయిస్టులు వదిలి వెళ్లారు. అయితే మావోయిస్టుల డిమాండ్స్‌పై ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు.

# మంత్రి సీతక్కతోనే పెద్దాపూర్ గ్రామాభివృద్ధి

**గ్రామానికి రోడ్లు, డ్రైనేజీ, త్రాగు,సాగు నీరు**

**మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు**

**ఎమ్డీ.షుకూర్**



**వెంకటాపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క తోనే ములుగు నియోజకవర్గంతో పాటు పెద్దాపూర్ గ్రామం అభివృద్ధి చెందుతుందని కాం గ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎమ్డీ. షుకూర్ అన్నారు. ములుగు నియోజకవర్గం వెంకటాపూర్ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గురువారం స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రతి పక్షా హోదాలో సీతక్క చేసిన పోరాటాల కారణంగా కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంత్రి సీతక్క ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా ప్రజల పక్షాన వారికి అండగా ఉందని ఆయన తెలిపారు. కేసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతమవుతూ కాలం వెళ్లదీశారని, రైతులు, కుల సంఘాలు, నిరుద్యోగులు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేక తతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలో సాగునీరు, త్రాగునీరు, రోడ్లు, వైద్యం, విద్య సౌకర్యం కల్పించారని ఆయన తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని వివరించారు. సిఎం రేవంత్ రెడ్డి పాలనలో మం త్రి సీతక్క ఆధ్వర్యంలో ములుగు జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని మైనార్టీ సెల్ నాయకుడు షుకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు గట్టు మహేందర్, బీసీ సెల్ గ్రామ అధ్యక్షుడు దబ్బెడ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి చెప్యాల రఘు, వార్డు సభ్యులు రత్నం నర్సయ్య నిర్మల, కిసాన్ సెల్ గ్రామ ఉపాధ్యక్షుడు గుండెగాని శ్రీనివాస్, ఎస్టీ సెల్ గ్రామ అధ్యక్షులు బిస్కుల పైడి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం కొరకు మహిళలు పోస్ట్ ఆఫీస్‌లో సేవింగ్ ఖాతా ఓపెన్ చేసుకోవాలి



**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త** మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ క్రింద 500 రూపాయలు మరియు మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వబోతున్నది. ఇందు నిమిత్తం అందరూ పోస్ట్ ఆఫీస్‌లో సేవింగ్ ఖాతా ఓపెన్ చేయవలసిందిగా కోరుతున్నాము.రూపాయలు 500తో మీరు పిఓఇస్‌బి ఖాతా ఓపెన్ చేసుకోవచ్చును మరియు ఏటీఎం కార్డు కూడా ఇవ్వబడును.ఈ ఏటీఎం కార్డు ద్వారా ఏ బ్యాంకు ఏటీఎంలోనైనా డబ్బులు తీసుకోవచ్చును, ఆన్‌లైన్ లావాదేవిలు కూడా చేసుకోవచ్చును.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుతున్నామని ఒక ప్రకటనలో జిల్లా వరంగల్ తపాలా పర్యవేక్షకులు ఎస్‌విఎల్ఎన్ రావు మరియు నర్సంపేట ఉపతపాలా పోస్ట్ మాస్టర్ డి.రాజేందర్, పిఏ సురేష్ తెలిపారు.

## శ్రీరామ అక్షింతలతో రామ భక్తులు శోభాయాత్రకు అపూర్వ స్వాగతం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శ్రీరామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు జగిత్యాల పట్టణంలో అపూర్వ స్వాగతం లభించింది.పట్టణంలోని గీత గ్రంథాలయ నుండి అక్షింతలను విద్యానగర్ రామాలయానికి తరలించారు.అత్యంత భక్తి శ్రద్ధలతో అక్షింతల కలశాలను తలపైన పెట్టుకొని శ్రీరామ నామ సంకీర్తనలతో పట్టణంలో ఊరేగించారు.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాటాలు,భజనలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోని కోట్లాది హిందువుల కలలను సాకారం చేస్తూ శ్రీరామ జన్మభూమి అయోధ్యలో భవ్యమైన ఆలయ నిర్మాణం పూర్తయి జనవరి 22వ మందిరం ప్రారంభం అవుతున్న సందర్భంగా 22వ తారీఖు నాడు ప్రాణ ప్రతిష్ట సమయంలో ప్రతి ఇంటిలో అందరూ పూజ చేసుకోవాలని ప్రతి దేవాలయంలో ఘంటానాదం చేయాలని సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని తెలిపారు. అక్షింతలు జనవరి ఒకటవ తారీఖు నుండి 15వ తారీఖు వరకుప్రతి ఒక్కరికి గడపగడపకు అందిస్తామని వాటిని ఎలా ఉపయోగించుకోవాలని ప్రతి ఇంటికి గడపగడపకు తిరిగి చెబుతామని తెలిపారు.ఈ సందర్భంగా అయోధ్య నుండి వచ్చిన అక్షింతలతో పాటు ఆహ్వానపత్రాలు, శ్రీరాముల చిత్రపటాన్ని ప్రతి ఇంటింటికి అందించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్‌వారి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ వారు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా ప్రచారక్ బుర్ర లోకేష్, జి.భీమనాతి శంకర్,ఆకుతోట శ్రీనివాస్, ఎన్నమనేని అశోక్‌రావు,మండలోజు రాజేంద్ర ప్రసాద్, గుండేటి రాజు,ఇతర స్వయం సేవకులు విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మామిడాల రాములు,గాజోజు సంతోష్,జిట్టవేణి అరుణ్,ఇతర కార్యకర్తలు వివిధ క్షేత్రాలు బీరెల్లి స్వప్న,వీరబత్తిని కొవ్వొజ్ గాజోజు,వర్షిని,ఇతర మహిళలు హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు క్రిస్మస్ దుస్తుల పంపిణి

**- మండల తహసీల్దార్ జక్కని నరేందర్**



**చొప్పదండి ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్మస్ సోదరులకు ప్రభుత్వం నుండి దుస్తులను పంపిణి చేస్తున్నట్లు క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గనైజేషన్ కమిటి చొప్పదండి నియోజక వర్గం, మండల తహసీల్దార్ జక్కని నరేందర్ తెలిపారు. ఈ మేరకు ఈనెల 22 న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గంగాధర ఎక్స్ రోడ్డులోని వి.ఏ.ఎస్. గార్డెన్‌లో దుస్తుల పంపిణీతోపాటు విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన క్రిస్టియన్ సోదర సోదరీమణులు అందరూ సకాలంలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

# ములుగు వార్త

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన

**ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**



**ములుగు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** జనగాం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ములుగు ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ హైదరాబాద్‌లో తన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనగాం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డిని గండ్రకోట దంపతులు కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ తమ రాజకీయ జీవితానికి గాడ్ ఫాదర్‌గా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి కలకాలం ఆయురారోగ్యాలు అష్టయిశ్వర్యా లతో నిండు నూరేళ్ల జీవించాలని తెలిపారు. తమ కుటుంబానికి ఎల్లప్పుడు సపోర్టుగా ఉంటూ తన ఆశీర్వాదం ఉండాలని, తమకు రానున్న రోజుల్లో మరింత అండగా ఉండాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ నేతృత్వంలో ప్రతి పక్ష హోదాలో రాష్ట్ర ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలని వారు తెలిపారు.

## తొలిమెట్టు కార్యక్రమాన్ని పక్కాగా అమలుచేయాలి

**డిఆర్‌పి చల్ల షర్మిలా**

**కాంప్లెక్స్ కార్యదర్శి టి.రాధిక**



**ములుగు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్య క్రమాన్ని పక్కాగా అమలు చేయాలని డీఆర్పీ చల్ల షర్మిల అన్నారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ కార్యదర్శి టి. రాధిక ఆధ్వర్యంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లెసన్ ప్లాన్, పాఠ్య పుస్తకం, వర్క్ బుక్ మూడింటిని అనుసంధానం చేస్తూ బోధన చేయాలని తెలిపారు. తొలిమెట్టు కార్యక్రమంలో బోధన చేసే సమయంలో టిఎల్ఎం ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ పెండ్యాల సరేంద్రం, ఆర్పీ వెంకటేష్, సీఆర్పీ కుమార్ పాడియా కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**పండ్లు, పాలు, అన్నదాన కార్యక్రమాలు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:






కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం హైద్రాబాద్ అసెంబ్లీ ప్రాంగణంతో పాటు జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. శాసనసభ ప్రాంగణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు, కె తారకరామారవు, తన్నీరు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో కౌశిక్‌రెడ్డితో కేక్ కట్ చేయించి, కేటిఆర్, హరీష్‌రావులు కౌశిక్‌రెడ్డికి కేకు కట్ చేసి ఆశీర్వదించారు. నియోజక వర్గంలోని జమ్మికుంట గాంధీచౌక్‌లో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటిల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. వీణవంక మండల కేంద్రంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పంపిణీ చేసారు. కమలాపూర్ మండ లంలో ఎంపిపి తడక రాణి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇల్లంద కుంట మండలంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్‌ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్‌వి విధ్యార్థి సంఘ నాయకులు కొమ్మునరేష్ ఆధ్వర్యంలో కొత్తపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ముందు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పలు మండలాలలో పండ్లు, పాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, మాడ సాహదేవరెడ్డి, తక్కల్లపల్లి సత్యనారయణరావు, తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దిడ్డి రాము, మారపెల్లి భిక్షపతి, రావికంటి రాజులతో పాటు పలువురు వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊర చెరువుకు 'లీకేజీ' గండం

**-ధర్మారం చెరువు నుంచి వృధాగా పోతున్న నీరు**
**-ఆయకట్టు సాగుకు అంతరాయం**
**-ఆందోళనలో ఆయకట్టు రైతులు**
**-మరమ్మతులు చేపట్టని అధికారులు**

కోనరావుపేట, ప్రభాతవార్త:







ఊర చెరువు పై ఆధారపడి ఆయకట్టు రైతులు పంటలు సాగు చేసుకుంటే, ఆ చెరువుకు లీకేజీ పడి తూం నుంచి నీరంతా వృధాగా పోతోంది. పంటల సాగు కోసం చెరువులో నిల్వ ఉన్న నీరంతా వృధాగా పోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. కొద్ది రోజులుగా ఈ నీరంతా తూం నుంచి లీక్ అవుతుండడంతో రైతులు అధికారులు దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం ధర్మారం ఊర చెరువు నుంచి లీకేజీ ద్వారా నీరంతా బయటకు వెళ్లిపోతుంది. గ్రామానికి ప్రధాన జలవనరైనా ఊర చెరువు కింద రెండు వందల వరకు ఆయకట్టు ఉంది. ప్రతి సారి చెరువు పై ఆధారపడి రైతులు పంటల సాగు చేసుకుంటున్నారు. వర్షాలు సంవృద్ధిగా కురియడంతో చెరువులోకి ఆశించినంతగా వర్షం నీరు వచ్చి చేరింది. దీంతో చెరువు నిండు కుండలా తలపించింది. కానీ అంతలోనే ఊర చెరువుకు రెండో తూం దగ్గర నుంచి నీరంతా వృధాగా పోవడంతో, చెరువులోని నీటి మట్టం తగ్గుతూ వస్తుంది. మరి కొద్ది రోజులు ఇలానే నీరంతా వృధగా పోతే , చెరువు ఏడారిని తలిపిస్తుందనీ రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఊర చెరువుకు మిసన్ కాకతీయ పథకం ద్వారా మరమ్మతులు చేపట్టినప్పటికి, అధికారుల పర్యవేక్షణ లోపంతో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఇలాంటి లీకేజీలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలోని మత్స్యకారులు ఈ చెరువ పై ఆధారపడి చేపల వేట సాగిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సీడి చేపలను ఇందులోనే పంపెకం చేపడుతున్నారు. కాగా చెరువులోని నీరంతా పోయి, ఎండిపోతే చేపలు మృత్యువాత పడి, తమకు ఉపాధి దూరమవుతుందని మత్స్యకారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు స్పందించి, నీరంతా వృధగా పోకుండా వెంటనే మరమ్మతులు చేపట్టి,తమను అదుకోవాలని ఆయకట్టు రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.

## అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో సిల్వర్




## మెడల్ సాధించిన వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థి

**సిరిసిల్ల టౌన్ 21, ప్రభాతవార్త ః**

అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో వికాస్ డిగ్రీ అండ్ పిజీ కళాశాల విద్యార్థి సిల్వర్ మెడల్ సాదించాడు. శాతవాహన యూనివర్సిటీ ఆద్వర్యంలో నిర్వహించిన యూనివర్సిటీ లెవల్ స్పోర్ట్స్‌లో వికాస్ డిగ్రీ అండ్ పిజీ కళాశాలకు చెందిన విద్యార్థి అనవెని వేణు సిల్వర్ మెడల్ సాదించాడు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని కళాశాలలో వేణును కళాశాల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్ ఘనంగా సన్మానించి అభినందించారు. అథ్లెటిక్స్‌లో సౌత్ జోన్ తమిళనాడుకు కూడ వేణు సెలెక్ట్ అయ్యాడు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నామపురం దేవరాజు, అద్యాపకులు విద్యార్థినీ, విద్యారులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ



**రుద్రంగి ప్రభాతవార్త :**

రుద్రంగి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి పడిపూజ గురువారం ఘనంగా జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజను గురుస్వామి శ్రీ చక్రవర్తుల పురుశోత్తమ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు, పండ్ల రసాలు, సుంగధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి ఆది వనజ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, ఎంపీపీ గంగం స్వరూపామహేష్, సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ఎంపీటీసీ మంచె లావణ్యారాజేశంలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 100 మంది అయ్యప్ప మాలాధారణ భక్తుల స్వామియే శరణ గోషణతో ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో అల్లాడి రమేష్, దయ్యాల కమలాకర్, బండారి నర్సయ్య, బాబా, మాడిశెట్టి ఆనందం, మేకల రాజేంధర్, మాడిశెట్టి అభిలాష్, గడ్డం శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 28న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

ఈ నెల 28న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఓ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 1, 2, 4, 7వ స్థాయి కమిటీ సమావేశం జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన, అలాగే మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 3, 5, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాలని కోరారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాడెద్దు మృతి

-రూ.60వేల నష్టం

**చిట్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



మండలకేంద్రం శివారు వెంకట్రావుపల్లి(సి)కి చెందిన జెట్టి కుమార్ అనే రైతుకు చెందిన కాడెద్దు పెద్ద చెరువు నల్లా బావి వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి అప్పటికప్పుడే మృతి చెందింది. కాడెద్దు మృతితో రూ.60వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు కుమార్ విలపిస్తూ చెప్పాడు. ట్రాన్స్ ఫార్మర్ విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన వారి నుండి ఎలాంటి స్పందన లేదని తెలిపారు. గతంలో పలు మూగజీవాలు ట్రాన్స్ ఫార్మర్‌కు తగిలి మృత్యువాతపడినట్లు తెలుస్తోంది. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ట్రాన్స్ ఫార్మర్‌ను ఎత్తు పెంచి నిర్మించాలని బాధిత రైతు డిమాండ్ చేస్తున్నారు.

## గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

డిసిఓ గోల్కోండ భిక్షపతి

**చిట్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని డిసిఓ గోల్కోండ భిక్షపతి తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు డిసెంబర్ 18నుండి జనవరి 6వరకు రూ.100చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. ఇందుకు సంబంధించిన ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న 11గంటలకు వారికి కేటాయించిన కేంద్రాలలో అర్హత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి పూర్తి చేసుకునే విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం టిజిసిఇటి.సిజిజి.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

## 28న మండల సర్వసభ్య సమావేశం

-యంపిడిఓ రామయ్య

**చిట్యాల, ప్రభాతవార్త:**



చిట్యాల మండల సర్వసభ్య సమావేశం ఈనెల 28న నిర్వహించడం జరుగుతుందని యంపిడిఓ రామయ్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని కోరారు. మండల సర్వసభ్య సమావేశానికి హాజరుకానీ అధికారులపై పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని యంపిడిఓ హెచ్చరించారు. సమావేశానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరుకానున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో కోత విధిస్తే ఉపేక్షించేది లేదు..

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు కోత విధిస్తే ఉపేక్షించేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఇటీవల మిల్లర్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు. రైతుల సమస్యల పట్ల అనునిత్యం తోడుగా ఉంటానని స్పష్టం చేశారు. రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం కొనుగోలులల్లో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని తేల్చి చెప్పారు. ఎన్నికలకు ముందు తాను ఇదే విషయాన్ని చాలా స్పష్టంగా తేల్చి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. తన పార్టీ నాయకులైన, ఇతర పార్టీ నాయకులైన ఎలాంటి ఒత్తిడిలు తీసుకురావద్దని, రైతు విషయంలో మిల్లర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని హెచ్చరించారు. దీంతో నియోజకవర్గంలోని రైతాంగం హర్షం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన ఐటీడీఏ పిఓ అంకిత్

### -స్థానిక మెడికల్ ఆఫీసర్‌కి మెమో జారీ చేయాలని

### జిల్లా వైద్య అధికారులకు ఆదేశాలు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

గురువారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ ఏటూరునాగారం అంకిత్ కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు, గిరిజన ప్రాంతాల్లోని ఆరోగ్య సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు రిజిష్టర్‌ను పరిశీలించి, వైద్యాధికారి గైర్హాజరైనట్లు గుర్తించి, గైర్హాజరైనందుకు సంబంధిత వైద్యాధికారికి మెమో జారీ చేయాలని ఐటీడీఏ డిప్యూటీ జిల్లా వైద్య అండ్ ఆరోగ్య అధికారిని ఆదేశించారు. డ్రగ్స్ స్టోర్ రూమ్‌ని తనిఖీ చేసి, పిహెచ్‌సి, సబ్ సెంటర్ స్థాయిలో అవసరమైనంత మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిసారీ బఫర్ స్టాక్ మందుల అందుబాటులో ఉండేటట్టు చూసుకోవాలని ఆదేశించారు. ల్యాబొరేటరిని పరిశీలించి, రియాజెంట్లు, టెస్టింగ్ కిట్‌ల లభ్యత, ప్రతిరోజు ఎన్ని పరీక్షలు చేస్తున్నారు. సెల్ కౌంటర్ పనితీరుపై ఆరా తీసి పేద గిరిజనులకు అందుబాటులో ఉండి సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వార్డులు, ఫర్నిచర్‌ను పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల, వెలుపల పరిశుభ్రత పాటించాలని సిబ్బందిని ఆదేశించారు.



## పారదర్శకంగా ఉపాధిహామి పనులు నిర్వహించాలి




**మరిపెడ, డిసెంబర్21, ప్రభాతవార్త**

మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామి పనులను గ్రామాలలో పారదర్శకంగా నిర్వహించాలని డిఆర్‌డిఓ ఏపిడి శాంతకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అధ్యక్షతన 13వ విడత మండల సమాజిక వేధిక సభ నిర్వహించారు. ఈసభకు ఆమె హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామసభలను నిర్వహించి ఉపాధిహామి పనుల లబ్ధిదారులను ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేవిధంగా చూడాలన్నారు. ఇప్పటివరకు 35గ్రామపంచాయతగీల రికార్డులను పరిశీలించామన్నారు. అందులో 80శాతం అవకతవకలే జరిగాయని అవినీతికి పాల్పడిన వారిని ఎవరిని వదిలిపెట్టేది లేదని కచ్చితంగా రికవరి చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో ఎంపిడివో కేలోతు దన్‌సింగ్, తొర్రూరు ఎంపిడివో సింగారపు కుమార్, ఏవివో యాకుబ్, ఉపాధిహామి పథకం జిల్లా గ్రీవెన్స్ అధికారి బెస్తం ఆదాం, ఏపిఓ మంగమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్‌నాయక్‌ను కలసిన డియంహెచ్‌వో అంబరీష



**మహబూబాబాద్, డిసెంబర్21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రవీందర్‌నాయక్‌ను మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీష గురువారం హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. హెల్త్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ కార్యక్రమాలను ముందంజలో ఉంచాలన్నారు. ఆయన వెంట డిప్యూటి డియంహెచ్‌వో మురళిధర్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపివో రుక్మొద్దిన్, హెచ్.వి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్ధిని సంజన శ్రీ

-అభినందించిన ప్రిన్సిపాల్ భిక్షపతి

**చిట్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని సంజన శ్రీ కబడ్డీ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గోల్కోండ భిక్షపతి తెలిపారు. ఈనెల 19న ఉమ్మడి వరంగల్ జిల్లా జేఎన్‌ఎస్ స్టేడియంలో జరిగిన క్రీడల పోటీల్లో పాల్గొని, రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థిని సంజ శ్రీని ప్రిన్సిపాల్‌తో పాటు, వైస్ ప్రిన్సిపాల్ సత్యం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఎంపికైన కేజీబీవి విద్యార్థినీలు

**కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ గురుకుల విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చల్ల సునీత గురువారం తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగనటువంటి అథ్లెటిక్స్ విభాగంలో 2కిలోమీటర్ల క్రాస్ కంట్రీ రన్నింగ్‌లో రాష్ట్ర స్థాయికి బి.శ్రావణి, డి.సాత్వికలు ఎంపికైనట్లు తెలిపారు. కామారెడ్డిలో రేపు జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థినీలను, పిఈటీ రాజేశ్వరిని ప్రిన్సిపాల్ చల్ల సునీత అభినందించారు.

# ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

## నగర మేయర్ గుండు సుధారాణి.. కేక్‌కట్ చేసిన మేయర్, కమిషనర్

## జేఏసి ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

పోచమ్మ మైదాన్, ప్రభాత వార్త

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. ప్రీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ ఎంప్లాయిస్ క్రిస్మస్ వేడుకలు 2023 బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్, కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషాలు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా వారం పాటు జరుగుతాయని, సుదీర్ఘ కాలంగా బల్దియా ప్రధాన కార్యాలయంలో జెఎసి ప్రతినిధులు వేడుకలు నిర్వహించడం ముదావహం అని, సర్వమత సమానత్వం పాటిస్తూ అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం హర్షణీయం అని, దసరా, రంజాన్, క్రిస్మస్ పర్వదినాల సందర్భంగా అవసర్దాలకు వస్త్రాలను, బహుమతులను అందజేయడం గొప్ప విషయమని, సర్వమత సంక్షేమమే మన అభిమతం కావాలని ఈ సందర్భంగా మేయర్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ దయ, క్షమగుణం కలిగి ఉండాలని ఏసు ప్రభువు సందేశించారని అన్నారు. సిబ్బంది, కుటుంబ సభ్యులతో సంతోషంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రీస్తు జననానికి గుర్తుగా ఇళ్లపైన ఏర్పాటు చేసే స్టార్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవని గుర్తు చేసుకున్నారు. కమిషనర్ దసరా, దీపావళి, రంజాన్, వినాయక చవితి పండుగల క్రమంలో బల్దియా నుండి సేవలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా అన్ని పండుగలను సమిష్టిగా ఐక్యమత్యంగా జరుపుకోవాలని అన్నారు. జేఏసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కానుకలను (వస్త్రాలను) మేయర్, కమిషనర్‌లు నాల్గో తరగతి సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్‌లు సంయుక్తంగా కేక్ కోసి ఒకరికొకరు అందజేసుకుని శుభాకాంక్షలు తెలుపుకోవడంతో పాటు ఉద్యోగులు, సిబ్బందికి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు, ఉద్యోగులు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ దైవ సందేశకులు రేవ.డా.డి.ఐజాక్ నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు అనిసుర్ రషీద్, సిపి వెంకన్న, సిఎంహెచ్‌ఓ డా.రాజేష్, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, జేఏసి అధ్యక్షులు గౌరి శంకర్, కార్యవర్గ సభ్యులు రాజరపు భాస్కర్, సర్జన్ రాజు, బొట్ల రమేష్, గోల్కొండ శ్రీను, సురేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.





# బీఎల్వోలకు సంక్షిప్త సవరణపై ట్రైనింగ్

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని 31 మంది బూత్ లెవల్ ఆఫీసర్లకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సంక్షిప్త సవరణ 01-01-2024 అర్హత తేదీని దృష్టిలో పెట్టుకొని నడికూడ తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో నడికూడ రైతు వేదికలో గురువారం ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఇందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన బూత్ లెవల్ ఆఫీసర్ల సేవలను కొనియాడి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఆర్ సత్యనారాయణ, మండల ఆర్ఐ లావుడ్య హేమానాయక్, సీనియర్ సహాయకులు శ్రీదర్, జూనియర్ అసిస్టెంట్ మహేష్, రాజు, రాణి, ప్రభాకర్, బీఎల్వోలు పాల్గొన్నారు.



# నేడు తెప్పోత్సవం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలు ఈ నెల 13వ తారీఖు నుండి అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. కాగా ఈ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రథమ ప్రధాన ఘట్టమైన తెప్పోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరగనుంది. శుక్రవారం సూర్యస్తమం వేళ స్వామి వారు గౌతమి నదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెప్పపై విహరించనున్నారు. ఈ నేపథ్యంలో దేవస్థాన అధికారులు గురువారానికి ప్రత్యేక తెప్పను అలంకరించి సిద్ధం చేశారు. శ్రీస్వామి వారు విహరించేందుకు గోదావరిలో ట్రయన్ రన్‌ను సైతం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లును పూర్తి చేసినట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు.

-ఏర్పాట్లు పూర్తి

భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తెప్పోత్సవం ఉత్తరద్వార దర్శనంలకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాదాయ శాఖ, గ్రామపంచాయతీ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లును పూర్తి చేశారు. డిశంబర్ 22వ తేదీన శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవం సందర్భంగా గోదావరి నదీ తీరాన హంస వాహనాన్ని సిద్ధం చేశారు. అలాగే డిశంబర్ 23వ తేదీన ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శానిటేషన్, క్లోరినేషన్ పనులను నిర్వహించారు. పుష్కరఘాట్‌లను శుభ్రం చేసి తాత్కాలిక డ్రస్సింగ్ రూంలు, తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో గోదావరి నదీతీరం వద్ద భక్తులు పుణ్యస్నానం ఆచరించే సమయంలో ఎటువంటి ప్రమాదాలు సంబవించకుండా హెచ్చరిక బోర్డులను, వలలను ఏర్పాటు చేశారు. అలాగే గజ ఈతగాళ్ళను కూడ సిద్ధంగా ఉంచారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక ఆల, ఏఎస్పీ పరితోష్ పంకజ్‌లు పర్యవేక్షించారు. ముక్కోటికి భద్రాచలం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.






# ప్రమాదకరంగా గేట్‌వాల్ రంధ్రం





నడికూడ,ప్రభాతవార్త:


నడికూడ మండల కేంద్రంలో మూలమలుపులో రోడ్డుకు అడ్డుగా ఉన్న నల్లా గేట్‌వాల్ రంధ్రం ప్రమాదకరంగా ఉంది. మూలమలుపులో ఉన్న గేట్‌వాల్ కనపడకపోవడం ఏం కొంచెం అదుపుతప్పినా అందులో పడిపోయే అవకాశాలు కనపడు తున్నాయి. మనుషులు, వాహనాలు, మూగ జీవాలు గేట్‌వాల్ రంధ్రంలో పడి గాయాల పాలయిన సంఘటనలు అక్కడ చోటు చేసుకుంటున్నాయని అక్కడి స్థానికులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా గ్రామాధికారి, పాలకులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వారి నిర్లక్ష్యంతో తరుచూ ప్రమాదాలు జరుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గురువారం మిడ్‌నైట్ సమయంలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మూలమలుపులో ఉన్న గేట్‌వాల్ రంధ్రం కనపడక అందులో బైక్‌తో సహా పడి తీవ్ర గాయాలపాలయ్యాడు.అక్కడ ఉన్న స్థానికులు వెంటనే అతనిని చికిత్స కోసం స్థానికంగా ఉన్న హస్పటల్‌కు తీసుకెళ్లారు. రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో ఎలాంటి లైటింగ్ కూడా లేకపోవడం ఈ సంఘటనకు కారణమని స్థానికులు చెబుతున్నారు. గ్రామాధికారి, పాలకులు పట్టించుకొని గ్రామంలో ఇలాంటి ప్రమాదకరంగా ఉన్నటువంటిని వాటిని గుర్తించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పంటనష్ట సాయం కోసం రైతుల ఎదురుచూపు

నడికూడ,ప్రభాతవార్త:

ఈ సంవత్సరం ఎప్రిల్‌లో పడిన ఈదురు గాలులతో కూడిన అధిక వర్షాలకు పంటలు పాడయి నష్టపోయిన రైతులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టసాయం కింద ఎకరాకు పది వేలు ఇస్తానని ప్రకటించి కొందరికి అందివ్వగా ఇప్పటి వరకు కూడా అందని రైతులు పంటనష్ట సాయం కోసం ఎదురుచూస్తున్నారు.ఈదురు గాలులతో కూడిన వర్షాలతో ఎక్కువగా వరి,మక్క పంటలు డ్యామేజీ కాగా ఎక్కువగా మక్క పంటలు పూర్తిగా పాడయ్యాయి.అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్,బీజేపి నాయకులు కూడా తిరిగి పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందివాలని డిమాండ్ చేశారు.అధికారులు కూడా సర్వేలు చేసి రైతుల పంటలను పరిశీలించి వివరాలు సేకరించారు.గత ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు పదివేల రూపాయల పంటనష్ట సాయం నడికూడ మండల పరిదిలోని రైతులకు అందలేదని కొందరు రైతులు చెబుతున్నారు.గత ప్రభుత్వంలో రైతులకు అందించాల్సిన పంట నష్ట సాయం అందకపోవడంతో ఈ ప్రభుత్వంలోనైనా అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు వరికెల కిషన్‌రావు కూడా ఒక ప్రకటనలో కోరారు.

## జనగామ వార్త



# పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ పట్టణంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. గురువారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో మెరుగైన విద్యాసామర్థ్యాలు సాధించడానికి అమలుచేస్తున్న ఉన్నతి లక్ష్య కార్యక్రమాల పరిశీలనలో భాగంగా పట్టణంలోని ధర్మకంచ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సందర్శించారు. ఈసందర్భంగా కార్యక్రమాల అమలు తీరును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులపై వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. అదేవిధంగా ఉన్నతి, లక్ష్యబోధన అభ్యసన ప్రక్రియలపై విద్యార్థుల అవగాహనను



పరిశీలించారు. తరగతి గది బోధనలో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలు కల్పించడానికి దృశ్యమాధ్యమాలను, ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ప్యానల్ బోర్డును తరచుగా ఉపయోగించాలని తద్వారా విద్యార్థులలో అవగాహన మెరుగవుతుందని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులను అన్ని సబ్జెక్టుల్లో ప్రాథమిక అంశాలపై ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావడానికి సరైన ప్రణాళికతో విద్యార్థులను సంసిద్ధులను చేయాలని ప్రధానోపా ధ్యాయులను ఉపాధ్యాయులను ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థుల విద్యా నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఏఎంఓ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీచేసిన అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :*



జనగామ మున్సిపల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేశ్‌కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్‌సరఫరా, ప్రజా ఆరోగ్యంపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత విభాగాల సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పురపాలక సంఘం పరిధిలోని ప్రతీ ఇంటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌరసేవలు అందించాలని పరిశుభ్రత తడి చెత్త పొడిచెత్త సేకరణ, ప్రజా ఆరోగ్యం, టౌన్‌ప్లానింగ్ విభాగం తదితర విభాగాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మున్సిపల్ కమిషనర్ బి.చంద్రమౌళిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో బంగారు పతకాలు సాధించిన ఏబీవీ విద్యార్థులు

*జనగామ టౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :*



ఈనెల 18, 19వ తేదీలలో నిట్ వరంగల్ నందు నిర్వహించిన కేయూ అంతర్ కళాశాలలో అథ్లెటిక్స్‌పోటీలలో జనగామ పట్టణంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు 1500మీటర్ల పరుగు పందెం, 4/400 మీటర్ల రిలేలో బంగారు పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.నర్సయ్య తెలిపారు. జి.ఉదయ్ కిరణ్ బీఏ ద్వితీయసంవత్సరం 1500మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 800మీటర్ల పరుగుపందెంలో రజిత పతకం, 4/400 మీటర్లరిలే నందు బంగారు పతకం సాధించారని తెలిపారు. జి. ఉదయ్‌కిరణ్ భువనేశ్వర్‌లో ఈనెల 26న జరిగే ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్స్ 1500మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడం జరుగుతుందని కళాశాల పీడీ డాక్టర్ టి.కళ్యాణి తెలిపారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్సయ్య, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, ఏవో ఎండి.సులేమాన్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సూపర్వైజర్‌గా ప్రశాంతి నియామకం

*జనగామ టౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :*

జనగామ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సూపర్వైజర్‌గా జె.ప్రశాంతిని నియమిస్తూ గురువారం ఒక ప్రకటనలో సంబంధిత అధికారులు పేర్కొన్నారు. నిజాంపేట మున్సిపల్ కార్యాలయం నుంచిటిడీపై నియమించారని, వారంలో సోమవారంనుంచి బుధవారం వరకు మూడురోజులు జనగామలో విధులు నిర్వహిస్తారని ప్రకటనలో పేర్కొన్నారు.

## 23న వల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**-స్వామివారు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈనెల 23న శనివారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచి శ్రీ సీతారామచంద్రస్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిస్తారని ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు, అర్చనలు ఉంటాయని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకం అలవాటుగా మార్చుకోవాలి

**-రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి**

*రఘునాథపల్లి, డిసెంబరు 21 ప్రభాతవార్త :*

ద్విచక్ర వాహనదారులు అందరూ విధిగా హెల్మెట్ వాడకాన్ని అలవాటుగా చేసుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. గురువారం మండలకేంద్రంలోని రూరల్ సీఐ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ హెల్మెట్ వాడకం, దాని ప్రయోజనాలపై ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. అంతకు ముందుగా ఆయన స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ విలేకరులకు స్థానిక ఎస్ఐ సిహెచ్.రఘుపతితో కలిసి హెల్మెట్లను పంపిణీచేశారు. ఈ సందర్భంగా జిల్లాలో తరుచుగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, హెల్మెట్ లేకపోవడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన తెలిపారు. అందువల్ల ద్విచక్ర వాహన దారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై విలేకరులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు మేకల రవీందర్, కొలుపుల రవి, ఎండి.దస్తగిరి, బంద రవీందర్, సుంకరి శ్రీనివాస్, కొన్నె సతీష్, రాసమల్ల రాజు, మోదుగు శ్రీణివాస్, రాసమల్ల యాకస్వామి, కందుల అనిల్, ఉమ్మడిశెట్టి శివరాం, రాసమల్ల అజిత్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



## తరిగొప్పుల ఎంపీటీసీని పరామర్శించిన కొమ్మూరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



తరిగొప్పుల ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి తల్లి అర్జుల భారతమ్మ మరణించగా విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి భారతమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అర్జుల మధుసూదన్‌రెడ్డితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్టన్ ఇన్‌స్టిట్యూట్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

*జనగామ టౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :*

లోక రక్షకుడు శాంతిమూర్తి యేసుక్రీస్తు అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలోని ప్రెస్టన్ ఇన్‌స్టిట్యూట్‌లో కరస్పాండెంట్ డా.బక్కప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని తెలిపారు. కరస్పాండెంట్ బక్కప్రవీణ్‌కుమార్ ప్రెస్టన్ తరుపున చేస్తున్న సేవా కార్యక్రమాలు, కృషి అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఏసీటీసీ ప్రొఫెసర్ వై.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ యేసుక్రీస్తు ఈ లోకానికి వెలుగు అని వివరించారు. అనంతరం జనగామ కులసమాజం, ఫాస్టర్లకు నూతన దుస్తులు పంపిణీ, విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీనర్సమ్మ, టీచర్లు బక్కసుమలత, జేసీల నవనీత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బీఎస్‌కె ఆధ్వర్యంలో విద్యార్థినికి ఉచిత ఆపరేషన్

*జనగామ టౌన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :*

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో (ఆర్‌బీఎస్‌కె) రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థినులకు నిర్వహించిన స్క్రీనింగ్‌లో భాగంగా వివిధ పాఠశాలల్లోని విద్యార్థినులకు గుర్తించిన కెలాయిడ్ (కణతి) తొలగింపు కేసును గురువారం జిల్లాప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. రఘునాథపల్లిలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని వీరునన్యకు ఆపరేషన్ ఉచితంగా చేయించడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ భాస్కర్, ఆర్‌బీఎస్‌కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీవాణి, ఫార్మాసిస్టు సాయికుమార్, ఏఎన్ఎం సరిత పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల నల్ల బ్యాడ్జిలతో నిరసన



**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
బిజెపి నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, బిజెపి రూరల్ ప్రధాన కార్యదర్శి వెంకన్న ఆధ్వర్యంలో గురువారం నర్సంపేట వరంగల్ రోడ్డు మూల అమరవీరుల స్తూపం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాల్నే జగన్ మాట్లాడుతూ వ్యక్తులు దూసుకొచ్చి బాష్ప వాయువు ప్రయోగించి అందరినీ గందరగోళానికి సృష్టించడానికి కారణమైనారు ముఖ్యంగా దీని వెనక ఇండియా కూటమి మరియు రాహుల గాంధీ ప్రమేయం ఉందని తెలిసింది. 2024 జరిగే సాధారణ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 3వ సారి భారీ మెజార్టీతో అధికారం చేజిక్కుకుంటుందని జీర్ణించుకోలేక బిజెపి పార్టీని అప్రతిష్ట పాలు చేయాలని ప్రతిపక్షం వారు కుట్ర పని ఇలాంటి గోరాలకు పాల్పడుతున్నారని అదేవిధంగా ఉపరాష్ట్రపతి కూడా అగౌరపరిచారని వెంటనే ఇండియా కూటమి సభ్యులు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో దేశ ప్రజల ఆగ్రహానికి గురి అవుతారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడోసారి గెలుపు తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డపెల్లి నరసింహారావులు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, వరంగల్ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, యువ మోర్చా నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్దులకు దుప్పట్ల పంపిణి



**నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
మండలంలోని గొల్లపల్లి గ్రామం లో వృద్దులకు జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు నిత్యవసర వసువుల పంపిణి కార్య క్రమం గురువారం చేపట్టారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో జేడీ ఫౌండేషన్ కన్వీనర్ కవితారెడ్డి మాట్లాడుతూ శీతాకాలం సందర్భంగా వృద్దులు, చిన్నపిల్లలు అతిజాగ్రత్తగా వ్యవహరించాలని సాధ్యమైనంత వరకు ఇంట్లో నుండి బయటకు రాకుండా ఉండాలని ఆమె కోరారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలితీవ్రత పెరిగిందని దీంతో బయటికి వచ్చే వృద్దులకు, చిన్నపిల్లలకు అనేక రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉందని ఆమె తెలియజేశారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ జేడి లక్ష్మినారాయణ ఆదేశానుసారం దుప్పట్లు, నిత్యవసర వస్తువులు వృద్దులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల విజయే ందర్‌రెడ్డి, వార్డు సభ్యులు హైమావతి, విజయలక్ష్మి, గ్రామస్తులు వృద్దులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో 36వ మహా అన్నదాన కార్యక్రమం



**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణం యందు గురువారం శ్రీశ్రీ అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో 36వ మహా అన్నదాన దాతలుగా శీలం నాగలక్ష్మి రామ కిషోర్ రెడ్డి దంపతుల శ్రేష్ట జన్మదిన సందర్భంగా సబ్ రిజిస్టర్ నర్సంపేట డాక్టర్ హిమబిందు డాక్టర్ శివానంద్ నాయక్ అమ్మ హాస్పిటల్ నర్సంపేట, లక్క నరేందర్, జాటోతు మంజిలాల్ చెన్నారావుపేట వాస్తవ్యులు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించి స్వామివారికి నైవేద్యం సమర్పించగా మాలాదార స్వాములకి భక్తులకి అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ 41 రోజుల మాల ధరించి దీక్షలో పాల్గొన్న ప్రతి అయ్యప్ప సేవకులు శబరిమల యాత్రకు బయలుదేరిన స్వాములకు శబరిమలైలో అన్ని వసతులు కల్పించి భద్రత ఏర్పాట్లతో ఉన్న శబరిమలైని దర్శించి తమ సొంత నివాసానికి జాగ్రత్తగా చేరుకోవాలని అయ్యప్పను వేడుకున్నారు. 26 27 28 29 రోజులలో జరిగే మహాకుంభాభిషేకంలో పెద్ద మొత్తంలో దాతలుగా ఎందరు ఉన్నా గాని మాలదార స్వాములు1173 ఉండగా 80 శాతం ఆలయంలో జరిగే ద్వితీయ మహాకుంభాభిషేకం 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ కుంభాభిషేకంలో పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
నర్సంపేట మున్సి పాలిటీ 18వ వార్డుకు చెందిన కీ.శే. అపరాధపు వెంకటమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి బుధవారం హైదరాబాద్ కిమ్స్ హాస్పటల్‌లో మరణించగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపిటిసి కాటా ప్రభాకర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మెరుగు సాంబయ్య, గాజుల రమేష్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు పంబి వంశీ, దూడల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు వెంటనే అందించాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు బందును వెంటనే రైతు ఖాతాలో జమచేయాలని లేనిపక్షంలో రాజకీయాలకు అతీతంగా రైతులతో అసెంబ్లీని ముట్టడిస్తామని రైతు, బిఆర్ఎస్ నాయకుడు గాదెం రాజ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటణలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యాసంగి పంట పనులు మొదలయ్యాయని రైతులకు పెట్టుబడి సహాయం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రైతు భరోసామాట దేవుడెరుగు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతుబందు నిధులను విడుదల చేయండి అని సూచించినప్పటికి కొత్త ప్రభుత్వం ఇప్పటి వరకు రైతుబందు విడుదల చేయకపోవడంపై ఆంతర్యం ఏమిటని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటి వరకు కేవలం అర ఎకురం భూమి ఉన్న రైతులకు మాత్రమే రైతుబందు రూపాయలు ఖాతాలో జమ అయ్యాయని అది సైతం నామమాత్రంగా జమకావడం బాదాకరమన్నారు. ఇలా రైతుల కన్నీళ్లను తుడువాల్సిన ప్రభుత్వం నేడు రైతు కంట నీరు చూస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతులంతా వెయ్యి కళ్లతో పెట్టుబడి సహాయం కోసం ఎదురు చూస్తున్నారని వారి ఇబ్బందులను గమణించి వెంటనే రెండు మూడు రోజుల్లో రైతుబందు నిధులను రైతుల ఖాతాల్లో జమచేయాలని లేని పక్షంలో రైతులకు అండగా, రైతుల ద్వారా అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## చట్టాలపై విద్యార్ధులకు అవగాహనుండాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
మహిళా బాలల హక్కుల చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రోగ్రామ్ రిసోర్స్ పర్సన్ గుడివాడ అశోక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీటి పడావో, బేటి బచావో కార్యక్రమంలో భాగంగా ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ నుండి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ బాలబాలికలు తమ హక్కులపైన తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడంతో పాటు పలు సూచనలు చేశారు. అనంతరం బృణహత్యలు నివారించడం లింగనిష్పత్తిలో ఉన్న వత్యాసాలను తగ్గించడంపై పల్లెసుద్దులు, నాటికల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రజిని, చైల్డ్‌వెల్ఫేర్ డిపార్టుమెంట్ సభ్యురాలు హర్షిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత, ఉపాధ్యాయ సిబ్బంది వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


# ఉప రాష్ట్రపతిని కించపరిచేలా వ్యవహరించడం సరికాదు



**చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
దేశ రెండో అత్యున్నతమైన వ్యక్తి అయిన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీష్‌గన్‌కడ్‌ను కాంగ్రెస్ నాయకులు కించపరిచేలా వ్యవహరించడం తగదని బిజెపి మండల పార్టీ కన్వీనర్ దామెరుప్పుల శేఖర్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎదుట ప్రతిపక్షాల ఎంపిలు కనీస విలువలు పాటించడం లేదన్నారు. అంతేగాక ఆ పార్టీ యువనేత రాహూల్‌గాంధీ తన స్థాయిని దిగజారే విధంగా ప్రవర్తించాడన్నారు. ఇలాంటి వికృత చేష్టలు మానుకొని బేషరతుగా ఉపరాష్ట్రపతికి క్షమాపనలు చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు వనపర్తి మల్లయ్య, నూకల కృష్ణయాదవ్, దామెరుప్పుల శ్రీను, మామిడాల రమేష్, నామోజు బ్రహ్మాచారి, చీకటి చిరంజీవి, చంద్రమౌళి, చిన్న శ్రీను, అఖిల్, నవీన్, రవితేజ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం కొరకు మహిళలు పోస్ట్ ఆఫీస్‌లో

# సేవింగ్ ఖాతా ఓపెన్ చేసుకోవాలి



**నెక్కొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త**
మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీ క్రింద 500 రూపాయలు మరియు మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వబోతున్నది. ఇందు నిమిత్తం అందరూ పోస్ట్ ఆఫీస్‌లో సేవింగ్ ఖాతా ఓపెన్ చేయవలసిందిగా కోరుతున్నాము. రూపాయాలు 500తో మీరు పివోఎస్‌బి ఖాతా ఓపెన్ చేసుకోవచ్చును మరియు ఏటీఎం కార్డు కూడా ఇవ్వబడును. ఈ ఏటీఎం కార్డు ద్వారా ఏ బ్యాంకు ఏటీఎంలోనైనా డబ్బులు తీసుకోవచ్చును, ఆన్‌లైన్ లావాదేవిలు కూడా చేసుకోవచ్చును. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుతున్నామని ఒక ప్రకటనలో జిల్లా వరంగల్ తపాలా పర్యవేక్షకులు ఎస్‌విఎల్‌ఎన్ రావు మరియు నెక్కొండ ఉపతపాలా పోస్ట్ మాస్టర్ మహమ్మద్ తౌసీమ్, యస్‌డి తన్వీర్ హైమద్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి ఎన్నికల్లో పోటీ చేస్తాం

## హక్కులను సాధించిన టీబీజీకేఎస్‌ను గెలిపించాలి

*భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త*

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పోటీ చేస్తుందని, కార్మికుల హక్కులను సాధించిన టీబీజీకేఎస్‌ను గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య కార్మికులను కోరారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో ఫిట్ కార్యదర్శి బాషనపల్లి కుమారస్వామి అదృక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య



మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘంగా కొనసాగిన సమయంలో సుమారు 60 డిమాండ్లను సాధించటం జరిగిందని, కొన్ని సమస్యలు మాత్రమే ఉన్నాయని వాటి పరిష్కారం జరగాలంటే ఈనెల 27న జరిగే ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కల్పించి సింగరేణిలో 15 వేల మంది డిపెండెంట్‌లకు ఉద్యోగాలను కల్పించటం జరిగిందని, తెలంగాణ ఇంక్రిమెంట్, లాభాల వాటా 16 నుండి 32 శాతంకు పెంపు, దీపావళీ బోనస్ పెంపు వంటి హక్కులను సాధించామన్నారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కార్మికులకు డబుల్ బెడ్ రూంలను 1000 నిర్మాణం చేయించి అందజేశామని, వివిధ కేటగిరిలలో యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు ప్రమోషన్‌లు అందించామన్నారు. మరోసారి గెలిపిస్తే మారు పేర్ల మార్పు, ఆదాయపు పన్ను నుండి మినహాయింపు వంటి మిగిలిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నాయకులు మెతుకుపల్లి సమ్మిరెడ్డి, దేవరకొండ మదు, గడిపె చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి గెలుపుతో కార్మికుల సమస్యలు పరిష్కారం

*భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త*



ఏఐటియుసి గెలుపుతో సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద జరిగిన ఫిట్ మీటింగ్‌లో రాజ్‌కుమార్ మాట్లాడారు. ఇప్పటి వరకు సింగరేణి గుర్తింపు సంఘం హోదాలో టీబీజీకేఎస్ ఎటువంటి స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించనందున కార్మికుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. సింగరేణిలో నూతన గనులు రానందున సింగరేణిలో యువ కార్మికుల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందని, ఇందుకోసం నూతన గనులు రావాలంటే ఏఐటియుసి గెలిపించాలని కోరారు. సింగరేణికి పూర్వవైభవం రావాలంటే ఏఐటియుసిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అనంతరం బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ మాట్లాడుతూ టీబీజీకేఎస్, ఐఎన్‌టియుసి, బిఎంఎస్ నాయకులు ఏఐటియుసి నాయకులపై అసత్యప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపును జీర్ణించుకోలేక అసత్య ప్రచారం చేస్తున్నారని, ఎన్ని రకాల ఆరోపణలు చేసినా నిరంతరం కార్మికుల పక్షాన పనిచేస్తున్న ఏఐటియుసిని కార్మికులు గెలిపించుటకు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు మాతంగి రాంచందర్, ఎం విజేందర్, రవికుమార్, కుడుదుల వెంకటేష్, కాపు కోమురయ్య, సురేష్, శ్రీనివాస్, రాజయ్య, దోర్నాల తిరుపతి, గంగవరపు శ్రీనివాస్, తోట రాంచందర్, నూకల చంద్రమౌళి, పి నారాయణ, సామ కృష్ణ, అల్లి చేరాలు, పర్వతాలు, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేటికే 5వ గని ఆవరణలో కూరపాటి శ్రీనివాస్ ఆద్వర్యంలో పలువురు ఏఐటియుసిలో చేరారు.

## నూతన ఆవిష్కరణలకు సహకరించాలి

*భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త*



నూతన ఆవిష్కరణలకు సహకరించాలని సహస్ర ఎడ్యూకేషనల్ సోసైటి మేనేజింగ్ డైరెక్టర్ పులిపాటి శ్యాంసుందర్ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావును కోరారు. క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్య నారాయణ రావును మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. సోసైటి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించటం జరుగుతుందని, ఇందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. నిరక్షరాస్యులైన రైతులకు సాంకేతిక పరిజ్ఞానంను అనుసరిస్తూ పంట పండించటంలో మెలకువలను తెలియపరచటం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా శ్యాంసుందర్ ఎంఎల్ఎ గండ్ర సత్తన్నకు కాకతీయ రాజులు ఉపయోగించే ఆనాటి కలంను బహుకరించారు.

## విప్లవ కార్మిక సంఘాలను గెలిపించాలి

*భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త*



సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో చక్రంలో సుత్తి గుర్తును బలపరచి విప్లవ కార్మిక సంఘాన్ని గెలిపించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అదృక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ క్రిష్ణ, ఎం శ్రీనివాసులు కోరారు. భూపాలపల్లి పట్టణంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో గురువారం ఎన్నికల పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలు కార్మికులకు తీరని ద్రోహం చేశారని, తిరిగి కార్మికులను ఓట్లు అడగటం హాస్యాస్పదమని అన్నారు. సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వంకు అనుగుణంగా వ్యవహరించి కార్మిక హక్కులను తాకట్టు పెట్టారని, అనేక హక్కులను హరించి వేశారని ఆరోపించారు. పాలక ప్రభుత్వం, గుర్తింపు సంఘాల కారణంగా మెడికల్ బోర్డులో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని, సింగరేణిలో ప్రవేటీకరణ వేగవంతంకు వారు కారణమయ్యారని అన్నారు. ఆదాయపు పన్ను రద్దు, సొంతింటి కల వంటి అనేక హామీలను బుట్టదాఖలు చేశారని అన్నారు. కార్మికుల హక్కుల సాధన విప్లవ కార్మిక సంఘాలతో సాధ్యమవుతాయని, ఈ ఎన్నికల్లో గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంకు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రగిరి శంకర్ అదృక్షత వహించగా నాయకులు కే విశ్వనాథ్, రాయమల్లు, సిహెచ్ నర్సింగం, బుర్రి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న బోనస్ చెల్లించాలి

*భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త*



తునికాకు సేకరణ దారులకు పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అదృక్ష, కార్యదర్శులు సూదుల శంకర్, పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తునికాకు సేకరణలో భాగంగా కూలీలు తునికాకు సేకరణ చేయగా 2016 నుండి ఇప్పటి వరకు బోనస్ చెల్లించలేదన్నారు. బోనస్‌ను కూలీల అకౌంట్‌లో సత్వరమే జమచేయాలని ఈ సందర్భంగా కోరారు.

## కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నాయకులు

*భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం కోర్టుకు హాజరయ్యారు. భూపాలపల్లి టిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పెట్టిన అక్రమ కేసుల్లో భాగంగా గురువారం కోర్టుకు హాజరైనట్లు పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, భూపాలపల్లి యూత్ కాంగ్రెస్ అదృక్షుడు తోట రంజిత్ తెలిపారు.

## సీఐటియు గెలుపు కార్మిక సంక్షేమానికి మలుపు

*భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త*



సిఐటియు గెలుపు కార్మిక సంక్షేమానికి మలుపు అని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద గురువారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లకు బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అదృక్షత వహించగా మంద నర్సింహారావు మాట్లాడారు. ఈనెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో ఉదయించే సూర్యుడు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. కార్మికుల వేతన ఒప్పందంతో పాటు అలవెన్స్‌లు ఇతర సదూపాయాలను కల్పించటం కోసం ఎటువంటి స్వార్ధ ప్రయోజనాలు లేకుండా పోరాటాలు చేసి సాధించటం జరిగిందని అన్నారు. సింగరేణిలో మార్పు రావాలి, సీఐటియుని గెలిపించాలని కోరారు. నాయకులు రాజేందర్, దేవేందర్, ప్రసాద్, శంకర్, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల బీఏ విద్యార్థుల క్షేత్ర పర్యటన

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :*

యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులు కాళేశ్వరంలోని అన్నారం సరస్వతి బ్యారేజిని రామప్పలోని రుద్రేశ్వర ఆలయాన్ని క్షేత్ర పర్యటనలో భాగంగా సందర్శించారు. గోదావరి నదిపై నిర్మించిన సరస్వతి బ్యారేజికి 66గేట్లు ఉన్నాయని నదిలో నీటిని నిల్వచేసి లక్ష్మీపంప్ హౌస్ ద్వారా ఎత్తిపోసి సాగునీటికి తాగునీటికి నీటిని అందించడానికి దీన్ని నిర్మించారని తెలిపారు. రామప్ప దేవాలయం నిర్మాణం గురించి రుద్రేశ్వర ఆలయం గురించి రామప్ప చెరువు కట్టడం గురించి అక్కడ గైడ్ ద్వారా వివరాలను తెలుసుకున్నారు. విద్యలో భాగంగా క్షేత్ర పర్యటనలలో పాల్గొంటే విద్యార్థులకు ప్రత్యక్ష అనుభూతి కలుగుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అర్థశాస్త్ర విభాగపు ఇన్‌చార్జి హెడ్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, డాక్టర్ కె.లక్ష్మీనారాయణ, డాక్టర్ ఇ.రమేష్, డాక్టర్ దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 30మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పరిపాలన విభాగంలో ప్రదీప్ శ్రవణ్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్శిటీ ప్రభుత్వ పాలన విభాగంలో ప్రదీప్ శ్రవణ్ గజ్జల్ల కు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ప్రదీప్‌శ్రవణ్ "ద ఇంపాక్ట్ ఆఫ్ గ్రామ జ్యోతి స్కీం ఆన్ ఎంపవర్మెంట్ ఆఫ్ గ్రామపంచాయతీస్ ఇన్ తెలంగాణ స్టేట్ " అనే అంశాన్ని ఆచార్య పి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో పూర్తిచేశారు. డాక్టర్ ప్రదీప్ శ్రవణ్ గజ్జలను పలువురు విద్యార్థులు స్కాలర్లు అధ్యాపకులు అభినందించారు.

# అంగన్వాడీ టీచర్ల కనీస వేతనాన్ని చెల్లించి పర్మినెంట్ చేయాలి

*మరిపెడ,డిసెంబర్21,ప్రభాతవార్త*



రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనాన్ని చెల్లించి వెంటనే పర్మినెంట్ చేయలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న కోరారు. గురువారం కొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక,కర్షక సమస్యలను పరిష్కరించాలని ఎన్నో సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ఆ ప్రభుత్వాలపై నిరసనలు, ధర్నాలు, సమ్మెల ద్వారా నిరసనలు తెలిపినా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లనే ఆయా ప్రభుత్వాలు అధికారంలోకి రాలేకపోయాయని అన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం కార్మికుల సమస్యలు తెలుసుకొని తక్షణమే పరిష్కారం దిశగా అడుగులు వేయాలన్నారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆశా వర్కర్లకు ఉద్యోగభద్రత కల్పించి పనిభారాన్ని తగ్గించాలన్నారు. బిల్డింగ్ రంగ కార్మికులకు టు లేదా ఫోర్ వీలర్స్ వహనాలను తక్షణమే అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, నాయకులు ఉమ, కలమ్మ, యాదగిరి, రాములు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## సదరం ధృవీకరణ పత్రంకై స్లాట్ బుక్ చేసుకోవాలి

*మహబూబాబాద్,డిసెంబర్21,ప్రభాతవార్త*

సదరం ధృవీకరణ పత్రం పొందాలనుకునే వారు ఈ నెల 22నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 22మధ్యాహ్నం 12గంటల నుండి స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు మండలాల పరిధిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లోనూ, పట్టణ పరిధి వారు పట్టణ ఆరోగ్య కేంద్రాల్లోనూ సంబందిత డాక్టర్‌లతో వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకొని ఉండాలన్నారు. అనంతరం ఏదైనా మీసేవా సెంటర్‌కు వెళ్లి సదరం వైకల్యం అంచనా, ధృవీకరణ కొరకు తేదీలను నిర్ణయించుకొని స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. ఈ నెల 27న 150స్లాట్‌లతో క్యాంపు నిర్వహణ కొనసాగుతుందన్నారు. దివ్యాంగులు గతంలో సాధారణ ధృవీకరణ పత్రాలు కలిగి ఉంటే వైకల్యం అంచనా చేయబడి అర్హతశాతం కంటే తక్కువగా ఉన్న వారి స్లాట్‌బుకింగ్ తిరస్కరించబడుతుందన్నారు.

## 23న జాబ్ మేళా

*మహబూబాబాద్,డిసెంబర్21,ప్రభాతవార్త*

ఈ నెల 23న ఫీల్డ్ స్టాఫ్/మార్కెటింగ్ సేల్స్ ఆఫిసర్ ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఐడిఓసిలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో శ్రీసాయి అగ్రి టెక్నాలజిస్ సహకారంతో 25ఫీల్డ్ స్టాఫ్ ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణత సాధించి ద్విచక్రవాహనంతో పాటుగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. సుమారు 21 నుండి 32సంవత్సరాల వయసు లోపు వారు అర్హులని కనీస వేతనంగా రూ.10వేల తోపాటు టిఏ, డిఏ చెల్లించడం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటుగా నాలుగు పాస్‌ఫోటోలు తీసుకొని జాబ్‌మేళాలో పాల్గొని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9908768489నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు సామాగ్రి పంపిణీ

*మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్21,ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లా వికాస తరంగిణి జిల్లా కోశాధికారి, ఆర్యవైశ్య మహాసభ రిజియన్ చైర్మన్, వాసవిక్లబ్ ప్రోగ్రాం ఆఫీసర్ కొండ్లె వెంకటేశ్వర్లు 64వ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక వెంకటేశ్వర బజార్‌లో జీవనోపాధి గడువడమే ఇబ్బందిగా ఉన్న మంచాల సరోజనమ్మకు నెలరోజులకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా బీద మహిళకు సహాయం చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మరికొంతమంది కూడా సేవా దృక్పథంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి శ్రీనివాస్, నాగేంద్ర ప్రదీప్, రేణిగుంట్ల లక్ష్మికాంతారావు, గుడిపాటి కృష్ణమూర్తి, జంగాల వెంకట్, శ్రీరంగం నర్సింహరావు, సాదు మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌కు 4రోజుల సెలవు

*మహబూబాబాద్,డిసెంబర్21,ప్రభాతవార్త*

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను నాలుగు రోజులు మూసివేయడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23, 24న శని, ఆదివారాలు వారంతపు సెలవులని, 25న క్రిస్మస్ పండుగ సందర్భంగా సెలువు ఉందని, 26న బాక్సింగ్‌డే సందర్భంగా సెలవు ఉన్నందున రైతులు గమనించి మార్కెట్ యార్డుకు వచ్చి ఇబ్బందులు పడొద్దన్నారు. తిరిగి ఈనెల 27 బుధవారం రోజున మార్కెట్ పునప్రారంభం అవుతుందని రైతులు తమ సరకులను తీసుకొని రావోచ్చని తెలిపారు.

## వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అవగాహన సదస్సు

*కురవి,డిసెంబర్21,ప్రభాతవార్త*



కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికాసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా గురువారం కురవి మేజర్ గ్రామపంచాయతీలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు హాజరైన మండల ప్రజాపరిషత్ అధికారి పి.సరస్వతి మాట్లాడుతూ ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం భారత ప్రభుత్వం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్‌పిజి కనెక్షన్‌లు, పేదలకు గృహాలు, ఆహార భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి దాని ప్రధాన పథకాల ద్వారా సంతృప్త మిషన్‌లో చురుకుగా నిమగ్నమైందన్నారు. సరైన పోషక ఆహారం, ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన త్రాగునీరు, నాణ్యమైన విద్య మొదలైనవి అర్హులైన వారందరికి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రేగూరి రఘుపతిరెడ్డి, ఎంపిటిసి చిన్నం భాస్కర్, వార్డు సభ్యులు నూతక్కి నర్సింహరావు, ఎపిజివిబి బ్యాంకు మేనేజర్ లోకేష్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## నేడు మండల సర్వసభ్య సమావేశం

*గార్ల, డిసెంబర్21 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మంధిరంలో నేడు శుక్రవారం ఉదయం 11గంటలకు ఎంపిపి అద్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని ఎంపిడిఓ రవీందర్ ఒక ప్రకటనలో పెర్కొన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేధికలతో విధిగా సమావేశంనకు సకాలంలో హజరుకావాలని పెర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హజరై సమావేశంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఐఎన్‌టీయూసీలో చేరికలు

*కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*




ఐఎన్‌టీయూసీలో మెయిన్ ఆస్పత్రిలో నిచేస్తున్న ఆస్పత్రి కార్మికులు ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ సందర్భంగా కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్, అభిషేక్‌లు చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఐఎన్‌టీయూసీ గడియారం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. విల్సన్, సుబ్రహ్మణ్యం, మంతెన బాలకృష్ణలు పాల్గొన్నారు.

## ఎంపిపి శివాజీ చౌహాన్‌పై అవిశ్వాస తీర్మాణం

*గార్ల, డిసెంబర్21 ప్రభాతవార్త:*



మండలంలోని 11మంది ఎంపిటిసిలలో 8మంది ఎంపిటిసిలు ప్రస్తుత ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్‌పై అవిశ్వాసం వ్యక్తం చేస్తు గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్‌డిఓ కార్యాలయంలోని రెవిన్యూ డివిజనల్ అధికారి అలివేలుకి అవిశ్వాస తీర్మాణపత్రంను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మండల పరిషత్ అద్యక్షులు నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తు మిగిలిన ఎంపిటిసిలకు ప్రభుత్వ కార్యక్రమాలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వ్యవహరించడంతో అవమానంగా భావిస్తున్నామన్నారు. పాలన వికేంద్రీకరణ స్పూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని పెర్కొన్నారు. ఎంపిపి మూడ్ శివాజీచౌహన్‌పై అవిశ్వాస తీర్మాణం ప్రతిపాదిస్తున్నామని, ప్రభుత్వ నియమనిబంధనల మేరకు అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టుటకు అనుమతించగలరని వినతి పత్రంలో కోరినట్లు వారు తెలిపారు. అవిశ్వాసం ప్రకటించిన ఎంపిటిసిలలో మాళోత్ వెంకట్‌లాల్, కట్టెబోయిన శ్రీనివాస్, భట్టు నాగరాజు, ఆలోత్ పరేంగన్, పసుపులేటి సుజాత, బాణోత్ మంజుల, ధనియాకుల రాజకుమారి, మన్నేపల్లి సుగుణాదేవి,లు ఉన్నారు.

## ఎంపిటిసీల ఫోరం మండల అద్యక్షులుగా వెంకట్‌లాల్

*గార్ల, డిసెంబర్21 ప్రభాతవార్త:*



ఎంపిటిసీల ఫోరం సంఘం మండల అద్యక్షులుగా మాజీ ఎంపిపి ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మండల పరిధి ఎంపిటిసిల సమావేశంలో ఎంపిటిసిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపిటిసిలు ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎన్నికైన వెంకట్‌లాల్ మాట్లాడుతు ఎంపిటిసిలు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి నావంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటిసిలు మాళోత్ వెంకట్‌లాల్, పసుపులేటి సుజాత, ధనియాకుల రాజకుమారి, భట్టు నాగరాజు, మన్నేపల్లి సుగుణాదేవి, బాణోత్ మంజుల, ఆలోత్ పరేంగన్, తదితరులున్నారు.

# వికసిత భారత్ యాత్రను జయప్రదం చేయాలి



<u>*తొర్రూరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త*</u>

కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి,అర్హులైన వారిని సంక్షేమ పథకాలలో చేర్పించే విధంగా వికిసిత భారత్ యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తేగా రాంమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం తొర్రూరులో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ అధ్యక్షతన,ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బిజెపి విజయం సాధిస్తుందని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని పీఠంపై కూర్చోవడం ఖాయమని తెలిపారు.మోడీ అహర్నిశలు దేశం కోసం కృషి చేస్తున్నారు అని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం తెస్తానని చెముతున్న రేవంత్ రెడ్డి,నియంతృత్వ పాలన,ఎమర్జెన్సీ ప్రకటించి ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఖూనీ చేసిన నిరంకుశ పాలనను దేశ ప్రజలు మరిచిపోలేదని,అట్లాంటి నిరంకుశ పాలనను తెస్తాం అంటే ప్రజలు రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేస్తారని,కేసీఆర్ కు పట్టిన గతే కాంగ్రెస్ పడుతుంది అని,తెలంగాణ లో ప్రజా పాలనను కోరుకుంటున్నారని ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పాలన కొనసాగితే పోరుబాట తప్పవని హెచ్చరించారు.పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి అస్తవ్యస్తంగా ఉన్న పానలను గాడిలో పెట్టాలని సూచించారు.ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని ప్రజల పక్షాన నిలబడి భాద్యత కలిగిన ప్రతిపక్షంగా బీజేపీ పోరాటం చేస్తుదని,ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన పథకం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగా రాములు,జిల్లా అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్,ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు,రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్,జిల్లా,మండల నాయకులు పైండ్ల రాజేష్,శేఖర్,నడిగడ్డ ఉపేందర్ కొండా యాకన్న,విజయ్ కుమార్,వినయ్ శర్మ,కాగు నవీన్,సంతోష్,చలపతి రాజ్,సందీప్,నూకల నవీన్,జగదీష్,శివ,భషీర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానానికి డస్ట్‌బీన్‌లు వితరణ

<u>*భద్రాచలం అర్భన్, ప్రభాతవార్త ::*</u>



శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న తడి, పోడి చెత్తలో భాగంగా దేవస్థానంకు 44 డస్ట్‌బిన్లు, పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ కొరకు 50 జతల సెఫ్టీ షూస్, గ్లోవ్స్, మాస్క్, అఫ్రోర్స్ ఐటీసీ వావ్ చీఫ్ మేనేజర్ ఉమాకాంత్ చేతులు మీదుగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఐటీసీ పీఎస్‌పీడీ చీఫ్ మేనేజర్ చెంగళ్‌రావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పారిశుధ్యంలో, ఐటీసీ వావ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం ఐటీసీ వావ్ చీఫ్ మేనేజర్ ఉమాకాంత్ మాట్లాడుతూ.. రామాలయంను గ్రీన్ టెంపుల్‌గా చేయుటలో ఐటీసీ వావ్ ఎలప్పూడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ మెనేజర్ సత్యశ్రీనివాస్, ఆలయ సిబ్బంది, ఐటీసీ వావ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజేతలకు సానికొమ్ము బ్రహ్మారెడ్డి అభినందన

<u>*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*</u>

కొత్తగూడెంలో బుధవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో 8, 10, 12 ఏళ్లలోపు బంగారు పతకాలు, రజత పతకాలు సాధించి, వచ్చే నెలలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన చిన్నారులను ప్రగతి విద్యానికేతన్ కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి అభినంధించారు. వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం.సత్యనారాయణ, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సింగరేణి పరిరక్షణ బీఎంఎస్‌తో సాధ్యం

<u>*భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త*</u>

సింగరేణి సంస్థను రక్షించుకోవాలంటే వచ్చే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఎంఎస్‌ను గెలిపించాలని ఆ సంఘం జేబీసీసీఐ మెంబర్, జాతీయ బొగ్గు గనుల ఇంచార్జీ కొత్తకాపు లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం రాత్రి బిఎంఎస్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన బ్రాంచీ కమిటీ సమావేశంకు బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అద్యక్షత వహించగా లక్ష్మారెడ్డి మాట్లాడారు. 2014లో సింగరేణి మిగులు నిధులు 3500 కోట్లు ఉండగా నేడు సింగరేణి బ్యాంకుల్లో తీసుకున్న అప్పులు 10800 కోట్లు, సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు 26700 కోట్లు ఉందని, తెలంగాణ సాధించుకొని కేసిఆర్ సింగరేణిని నిండా ముంచారని ఆరోపించారు. 2014 నుండి 2023 వరకు ప్రగతి భవన్‌కు పిలిచి సింగరేణి కార్మికులకు ఉద్యోగ అవకాశాలు పెంచే నూతన గనులను చేపడతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. సింగరేణిలో నడుస్తున్న అండర్‌గ్రౌండ్ గనులను కేసిఆర్ ప్రభుత్వం ప్రవేట్ పరం చేస్తుంటే నోరు మెదపని



టీబీజీకేఎస్, ఏఐటియుసిలు ఇప్పుడు ఏ విధంగా కార్మికుల ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. సింగరేణిలో బిఎంఎస్ అధికారంలోకి రాగానే సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి చేసే ప్రవేట్ విధానంను పూర్తిగా రద్దు చేస్తుందని, కార్మికుల ఉద్యోగ భద్రతను కల్పిస్తామని, ఈ ఎన్నికల్లో కాగడా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గుర్తింపు సంఘంగా అధికారంలోకి రాగానే ఇన్‌కంటాక్స్ రియంబర్స్‌మెంట్ అమలు చేస్తామని, స్వంత ఇంటి స్థలం, రిటైర్ట్ కార్మికులకు అధికారులతో సమానంగా 25 లక్షల సీపీఆర్‌ఎంఎస్ స్కీం అమలు చేస్తామని, నూతన బొగ్గు బ్లాకులను తీసుకువస్తామని, సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చేస్తామని, కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా వేతనాలను చెల్లిస్తామన్నారు. కార్మికుల మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తామని, ప్రభుత్వం బకాయి పడిన వేల కోట్లను వసూలు చేస్తామని, మెడికల్ బోర్డు అవినీతి కుంబకోణంను పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, డిస్మిస్ అయిన కార్మికులకు షరతులు లేకుండా తిరిగి విదులకు తీసుకునే విధంగా యాజమాన్యంను ఒప్పిస్తామని, బొగ్గు ఆధారిత పరిశ్రమల స్థాపన చేస్తామని వివరించారు. అనంతరం పలువురు బీఎంఎస్‌లో చేరగా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆద్వర్యంలో యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సమావేశంలో నాయకులు సుజేందర్, రేనుకుంట్ల మల్లేష్, బత్తుల స్వామి, పాండ్రాల మల్లేష్, పునిత్, తాండ్ర మొగిలి, భాస్కర్, రాసకట్ల నర్సింగరావు, ఈర్ల సదానందం, అటుకుల రాజిరెడ్డి, శ్రీనివాస్, కొత్తూరి మల్లేష్, పని రమేష్, సమ్మయ్య, అల్లం శ్రీనివాస్, కెకెర్ల కార్తీక్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యుత్ ఉద్యోగుల డివిజన్ అధ్యక్షుడిగా నరసయ్య

<u>*తొర్రూరు,డిసెంబర్ 21,ప్రభాతవార్త*</u>



బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం డివిజన్ కేంద్రంలోని చాంబర్ ఆఫ్ కామర్స భవనంలో నూతన కమిటీని ప్రకటించారు.సంఘ డివిజన్ అధ్యక్షునిగా సలుగు నరసయ్య,కార్య నిర్వాహక అధ్యక్షునిగా పి.వంశీ,ఉపాధ్యక్షుడు మచ్చ సునీల్,కార్యదర్శిగా బి.మేత్రం,ఆర్థిక కార్యదర్శిగా తేలిక యాకన్న,కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.అశోక్,మహిళా ప్రతినిధిగా ఈ ఉమారాణి,డివిజన్ సలహాదారుగా కోటి లింగంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్పీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి నీలారపు రాజేందర్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగు సత్యనారాణల ఆధ్వర్యంలో ఎనుకున్నారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో బీసీలకు బదిలాలు పదోన్నతులలో జరుగుతున్న అన్యాయాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.బీసీలు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని,బీసీ విద్యత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అందరూ ఏకం కావాలన్నారు.నూతన కమిటీ ప్రతినిధులు బీసీల సమస్యలపై నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.బోజాలు,ఏఓ సంతోష్ కుమార్,మచ్చ ఐలయ్య,ఎం రమేష్,ఆర్ సత్యనారాయణ,ఎన్ ప్రసాద్,శామకూరి శ్రీనివాస్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

<u>*నెల్లికుదురు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*</u>

మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలోని కాలనీలో మండల పరిషత్ నిధులను చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణం పనులను స్థానిక సర్పంచ్ అశోక్‌తో కలిసి ప్రారంభించినట్లు మండల ఎంపిటీసి ఫోరం అధ్యక్షులు,ఎర్రబెల్లిగూడెం ఎంపిటీసి బత్తిని అనీల్‌గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మండల పరిషత్ నిధులనుండి తనకు కేటాయించిన ఎంపిటీసి నిధుల నుండి 120మీటర్ల సిసి రోడ్డు పనులను ప్రారంభించామన్నారు.త్వరలో వచ్చే నిధులనుండి మిగిలిపోయిన సిసిరోడ్డును పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్‌ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు భూముల శ్రీనివాస్,బొమ్మెర అనీల్,గడ్డల రాము,పబ్బోజు శేఖర్,మహ్మద్ రషీద్, గొల్లపెల్లి సురేష్,రాజబోయిన రాంమూర్తి, బూర్గు యాకయ్య,గొల్లపెల్లి సోమయ్య,బొమ్మగాని బిక్షపతి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గోశాల నిర్వహణకు విరాళం సమర్పించిన అమెరికా అక్కచెల్లెళ్ళు

<u>*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*</u>

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల నిర్వహణ నిమిత్తం అమెరికాకు చెందిన నడింపల్లి సాహితీ సాయికసూర్తి (యూఎస్‌ఏ) రూ.50వేలు, తన సోదరి నడింపల్లి ప్రణతి వర్మ రూ.11,111లు సమర్పించారు. దేవస్థానంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన నడింపల్లి సాహితి సాయికస్తూరి కూచిపూడి నృత్య ప్రదర్శనతో భక్తులను ఆకట్టుకుంది. ప్రదర్శన అనంతరం గోశాల నిర్వహణ విరాళాన్ని సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు సమర్పించి రామభక్తిని చాటుకుంది. ఈ సందర్భంగా సాయిబాబా అమెరికా అక్కచెల్లెలను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీను ఉన్నారు.



# ఎస్ఎస్సీలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త
ఎస్ఎస్సి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి రామారావు కోరారు. మండలంలోని అయోధ్యా పురం ఉన్నత పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేసారు. గత సంవత్సరం ఈ పాఠశాల నుండి ఎస్ఎస్సి ఉత్తీర్ణత శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం ఎస్ఎస్సిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, అందులో కనీసం ఇద్దరు విద్యార్థులైనా 10 జిపిఎ సాధించేలా వారిని సిద్ధం చేయాలని కోరారు. ఇప్పటి నుండే ఎస్ఎస్సి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అన్ని సబ్జక్టులలో వారిని నిష్ణాతులను చేయాలని సూచించారు. అయోధ్యాపురం హైస్కూల్‌ను ఎస్ఎస్సి పరీక్షా కేంద్రంగా నిర్వహిస్తున్న క్రమంలో ప్రాంగణంలో అందుబాటులో ఉన్న కనీస మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహారం, మధ్యాహ్నభోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులతో మాట్లాడిన డిఇఒ ప్రభుత్వం జారీ చేసిన మెనూను ప్రతి రోజు పాటించాలని సూచించారు. పాఠశాల నుండి విద్యార్థులు వెళ్లిపోయినప్పటికీ వారు మీ సేవలను ఎప్పటికి గుర్తుచుకుంటా



న్నారు. ఉపాధ్యాయ సిబ్బంది కూడా ప్రతిరోజు మధ్యాహ్న భోజన ప్రక్రియను పర్యవేక్షిస్తూ మెనూ ఖచ్చితంగా పాటించేలా చూడాలని సూచించారు. డిఇఒ వెంట ఎసిజిఇ శ్రీరాములు పాఠశాల సందర్శనలో పాల్గొనగా ఇంచార్జి హెచ్ఎం మహ్మద్ షాహిద్ పాఠశాల నిర్వహణ గురించి వివరించారు.




# క్రషర్ పేలుళ్లపై ప్రజల ఆందోళన

**చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త
మండలంలోని నెక్కొండ రోడ్డులో అయోధ్యాపురం గ్రామ సమీపంలోని బోడగుట్ట వద్ద నిర్వహిస్తున్న ఓ స్టోన్ క్రషర్‌లో చేపడుతున్న బాంబ్ బ్లాస్టింగులపై ఆ పరిసర గ్రామాలకు చెందిన వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్‌లో చేపడుతున్న భారీ పేలుళ్ళ కారణంగా గుట్ట పరిసరాల్లో ఉన్న పంటపొలాల్లో రాళ్ళు ఎగిరిపడి పంటలు ధ్వంసమవుతున్నాయని, దుమ్ము పేరుకుపోతున్నదని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా క్రషర్‌కు సమీపంలో ఉన్న గాజులగట్టు దాని శివారులోని కొన్ని తండాల్లోని ఇళ్ళ బాంబు బ్లాస్టింగుల ధాటికి గోడలు, శ్లాబులు పగుళ్ళ చూపుతున్నాయని ఆరోపిస్తున్నారు. క్రషర్ నిర్వహణకు గుట్టపై పేలుళ్ళ జరుపుతున్నప్పటికీ అప్పుడప్పుడు చోటు చేసుకుంటున్న భారీ పేలుళ్ల ప్రజలను కలవరపెడుతున్నాయి. గతంలో ఆగస్టు మాసంలో ఈ క్రషర్‌లో జరుగుతున్న పేలుళ్లపై పరిసర రైతులు, గాజులగట్టు గ్రామస్తులు క్రషర్ వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఆ తర్వాత రెండు రోజులకు ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు కూడా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు. దీనిపై మైనింగ్ అధికారులు క్రషర్‌ను సందర్శించి విచారణ కూడా చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినప్పటికీ పేలుళ్ళ అదే విధంగా చేపడుతున్నారని, ఈనెల 20 రాత్రి సమయంలో జరిగిన భారీ పేలుడు కారణంగా పంట చేలలో



రాళ్ళు ఎగిరి పడ్డాయని, కొందరి ఇళ్ల గోడలకు పగుళ్ళ చూపాయని ఆరోపిస్తూ అదేరాత్రి కొంతమంది క్రషర్ వద్ద ఆందోళనకు దిగగా అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని శాంతపరిచారు. దీనిపై గురువారం గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసిన క్రమంలో క్రషర్‌ను సందర్శించిన ఎస్ఐ అక్కడి పరిస్థితులపై ఆరా తీసినట్లు తెలిసింది. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా క్రషర్‌లో చేపడుతున్న బ్లాస్టింగ్‌లను నియంత్రించాలని, అధికారులు దీనిపై తగిన చర్యలు చేపట్టాలని పలువురు గాజులగట్టు గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడీ సేవలు సక్రమంగా అందించాలి

గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త
అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తమ కేంద్రాల ద్వారా అన్ని రకాల సేవలను సక్రమంగా లబ్దిదారులకు అందించాలని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజ్మీ ఆదేశించారు. మండలంలోని భూపతిపేట, కొత్తపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ప్రాజెక్టు అధికారిణి సందర్శించి అక్కడ లబ్దిదారులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి వాటి నిర్వహణతీరును సమీక్షించారు. పూర్వ ప్రాథమిక విద్యను కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఏ విధంగా అందిస్తున్నది పరిశీలించారు. ఆటపాటల ద్వారా చిన్నారులను పూర్వ ప్రాథమిక విద్యవైపు ఆకర్శించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో లబ్దిదారులుగా నమోదై ఉన్న



చిన్నారుల శారీరక పెరుగుదలతో పాటు వారి బరువు, జబ్బల చుట్టుకొలతలను పరిశీలించిన సిడిపిఓ ప్రతినెల వీటిని అమలు చేస్తున్న తీరును రికార్డుల పరిశీలన ద్వారా క్రాస్‌చెక్ చేసారు. పెరుగుదల పర్యవేక్షణ కార్డులను కూడా నిరంతరం నిర్వహిస్తున్నారా లేదా అని కూడా పరిశీలించారు. ఆరోగ్యలక్ష్మి కింద కేంద్రంలో వండిపెట్టే పోషకాహార పదార్థాల నాణ్యతను కూడా సిడిపిఓ ఈ సందర్భంగా పరిశీలించారు. పోషకాహారం అందించేందుకు కేంద్రాలకు సరఫరా చేస్తున్న సామాగ్రి వినియోగాన్ని స్టాకు రిజిష్టర్ల తనిఖీ ద్వారా పరిశీలించారు. కేంద్రాల సందర్శన అనంతరం సదరు వివరాలను సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ స్థానిక విలేకరులకు తెలిపారు.

# హమాలీ కార్మికులకు కొత్త రేట్లు నిర్ణయించాలి




కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త
కేసముద్రం వ్యవసాయమార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ కూలి, బండి హమాలీలు ట్రేడింగ్ కంపెనీలకు సంబంధించిన వ్యాపారుల తో రేట్ల విషయంలో కుదుర్చుకున్న ఒప్పందం గడువు పూర్తవుతున్నందున నూతన రేట్ల నిర్ణయానికి చర్యలు చేపట్టాలని ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న కోరారు. ఈమేరకు గురవారం మార్కెట్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌కు ఏఐసిటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. గత సంవత్సరం కుదుర్చుకున్న రేట్ల ఒప్పంద గడువు ఈనెల 31తో ముగియనుందని, తిరిగి నూతన రేట్లను నిర్ణయించి 2024 జనవరి 1 నుండి వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు మార్కెట్ చైర్మన్, మార్కెట్ అధికారులు మధ్యవర్తిత్వం చేపట్టి నూతనరేట్ల అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దిశగా చర్యలు లేని పక్షంలో సరుకుల లోడింగ్, ట్రేడింగ్ కంపెనీలలో పనులను నిలిపివేస్తామని తెలిపారు. మార్కెట్ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చిన వారిలో కూలి హమాలీ, బండి హమాలీ కార్మికులు వేల్పుల వెంకన్న, సముద్రాల మల్లయ్య, సురేష్, వీరన్న, లక్ష్మణ్, బిచ్చు, వీరస్వామి, శ్రీనివాసరెడ్డి, కిషన్, ఎఐకెఎఫ్ రాష్ట్ర కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్ ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు విరాళం అందజేత

గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త
మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమవంతుగా మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చల్ల శ్రీనివాస్‌రెడ్డి (వరంగల్) తనయుడు చల్ల సుభాష్ రూ.50వేల ఆర్థికసాయమందించారు. పాఠశాలలో నమోదై ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన చేసేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు పోను మరో ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించి తరగతులు భోధిస్తున్నారు. కాగా వారికి ప్రతి నెల వేతనాలు ఇచ్చేందుకు బ్రాహ్మణపల్లి సర్పంచ్ పూనెం యాకయ్య, గ్రామానికి చెందిన పింగిలి మల్లారెడ్డి, బుడిగె సతీష్‌గౌడ్ తదితరులు కూడా తమవంతు సాయమందిస్తున్నారు. కాగా చల్లా సుభాష్ కూడా స్థానిక పృథ్వీ యూత్‌క్లబ్ అధ్యక్షుడు ముత్యం శ్రీనివాస్‌తో కలిసి గురువారం ఆ పాఠశాల హెచ్ఎం నాంపెల్లి మల్లయ్యకు రూ.50వేలు అందజేసారు. ఈ సందర్భంగా హెచ్ఎం మల్లయ్య మాట్లాడుతూ పాఠశాలకు చేయూతనిస్తూ విరాళాన్ని అందజేసిన చల్ల సుభాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో 1 నుండి 5 తరగతుల వరకు 62 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్నారని, పాఠశాలకు కేటాయించిన ఇద్దరు ఉపాధ్యాయులతో పాటు మరో ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్ ఇచ్చారని, తరగతుల నిర్వహణకు పూర్తిస్థాయిలో భోధనా సిబ్బంది సర్దుబాటు కాని పరిస్థితిలో మరో ఇద్దరు విద్యావలంటీర్లను కూడా నియమించి తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారి వేతనాల చెల్లింపుల కొరకు సహకరిస్తున్న వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వాయిపాపన్న పోస్టల్‌స్టాంపు విడుదలపై హర్షం

గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త
గౌడజాతి ముద్దుబిడ్డ, పోరాట యోధుడు దివంగత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ లాంటి బహుజన నాయకుడిని గుర్తించి ఆయన పేరుతో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపు రిలీజ్ చేయడం పట్ల సర్వాయి పాపన్నగౌడ్ గీతకార్మిక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కామగాని యాదగిరిగౌడ్ హర్షం వ్యక్తం చేసారు. పాపన్నగౌడ్ తన కాలంలో గీతకార్మికుల పట్ల కొనసాగుతున్న దోపిడిని అడ్డుకునేందుకు 1200 మంది సైన్యాన్ని తయారు చేసుకొని భువనగిరి గుట్టపై స్వంతంగా కోట నిర్మించుకొని అప్పటి నవాబురాజులపైన యుద్ధం ప్రకటించాడని, గీతాకార్మికుల విముక్తికి కృషి చేసాడని అలాంటి మహా పోరాట యోధుడికి గుర్తింపునిస్తూ మోడీ ప్రభుత్వం పోస్టల్ స్టాంపు ఆవిష్కరించడం ఎంతో సంతోషకరమన్నారు. గౌడజాతి పక్షాన ప్రధానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యాదగిరి ప్రకటించారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త
ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశాల కొరకు అర్హత కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని నర్సంపేట సోషల్ వేల్ఫేర్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 18 నుండి జనవరి 6, 2024 వరకు విద్యార్థులు రూ.100 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2023-24లో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుందన్నారు. గురుకుల పాఠశాలలో సీటు సాధించుటకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# పల్లెప్రగతి నివేధికపై అడిషనల్ కలెక్టర్ సమీక్ష

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి.. జిల్లా అధనపు కలెక్టర్ శ్రీజా

**ఏటూర్‌నాగారం,డిసెంబర్ 21 ,ప్రభాతవార్త:** స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పల్లె ప్రగతి నివేధిక సమీక్ష సమావేశం ఏటూర్‌నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపూర్ ఐదు మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శ్రీజా హాజరై మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా నర్సరీలు, సిగ్రిగేషన్ షెడ్లు, శానిటేషన్, పల్లె ప్రకృతి వనాల గురించి సమీక్షించారు. గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు చే యాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక జెడ్పి ఎస్‌హెచనఎస్ పాఠశాలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం సామాజిక వైద్యశాలను సందర్శించి వైద్య శాలలో ఉన్నటువంటి వార్డులన్నింటిని పరిశీలించారు. లేబర్‌రూమ్, ప్రసూతి,స్పెషల్ న్యూబర్న్ కేర్ యూనిట్, చిన్న పిల్లల వార్డును సందర్శించారు. వైద్యులందిస్తున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య,డివిజనల్ పంచాయతీ అధికారి స్వరూప, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్, ఐదు మండలాల పంచాయతీ అధికారులు హన్మంతరావు, శ్రీకాంత్, రామకృష్ణ, వివిధ మండలాల పంచాయతీ కార్యదర్శులు మరియు అధికారులు, వైద్యాధికారి డా.అనీల్, ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# యస్‌డిఎఫ్ నిధుల ద్వారా పూర్తయిన భవనాలను వాడకంలోకి తేవాలి..

## నెలరోజుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి

## కాళేశ్వరం 129సర్వే నంబర్‌లో జాయింట్ సర్వే నిర్వాహించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**కాళేశ్వరం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయ అభివృద్ధి పనులకు మంజూరైన 25కోట్ల రూపాయలతో చేపట్టిన పనులలో భాగంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ఈఓ కార్యాలయంలో సంబంధిత అధికారులతో పనుల పురోగతిపై సమీక్షా నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మింజూరైన నిధుల నుండి ఖర్చుచేసిన నిర్మాణ వ్యయాన్ని బేరుజూ వేసుకొని సరైన నివేదిక అందించాలన్నారు. ఇప్పటి వరకు ఖర్చుచేసిన వివరాలు పెండింగులో ఉన్న పనుల వివరాలు పూర్తి నివేదిక సమర్పించాలని అన్నారు. అలాగే గుత్తేదారు చేసిన పనులలో నాణ్యతను పరిశీలించి బిల్లుల చెల్లింపు చేయాలన్నారు. కార్యక్రమంలో కాళేశ్వరంలో గల 129సర్వే నంబర్‌లో మొత్తం భూమి 391ఎకరాలు ఉండగా 167.2ఎకరాలకు గెజిట్ ప్రకారం జాయింట్ సర్వే నిర్వహించి వారంలోగా నివేదిక అందించాలని సర్వే అనంతరం భక్తుల కొరకు డార్మెంట్రీ హాల్ నిర్మాణాన్ని చేపట్టాలని ఫారెస్ట్ అధికారులను, స్థానిక తాసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 100రూముల వసతి గృహాన్ని, భక్తులు అస్థికలు భద్రపరుచుకునే రెండస్తుల భవనాన్ని, రెండస్థులతో నిర్మించిన అన్నదాన సత్రాన్ని, సిఎం అతిథి గృహలను సంబంధిత అధికారలుతో కలిసి కలెక్టర్ సందర్శించారు. నిర్మాణాలు పూర్తయిన భవనాలను వాడకంలో తేవాలని పూర్తయిన భవనాలకు విద్యుత్తు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పనకు అదనంగా గుత్తేదారుకు నిధుల చెల్లింపులో పగడ్బంది లెక్కలను రూపొందించి ఇప్పటి వరకు గుత్తేదారుకు ముట్టిన నిధులు ఇంకా చెల్లించాల్సి న నిధుల వివరాలను పూర్తిస్థాయిలో నివేదిక సమర్పించాలని పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాళేశ్వరం ఆలయ ఈఓ మహేష్ కుమార్, పిఆర్ ఏఈ దిలీప్ కుమార్, డిఈ సాయిలు, తాసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఏఈలు అశోక్, రవీందర్, అటవీ అధికారులు పాల్గొన్నారు.





# ప్రతి ఇంటి నుంచి విధిగా చెత్త సేకరణ జరగాలి

## నగర మేయర్ గుండు సుధారాణి

## పారిశుధ్య, మలేరియా అధికారులతో సమావేశం



**పోచమ్మ మైదాన్, ప్రభాత వార్త:** బల్దియా వ్యాప్తంగా ప్రతి ఇంటినుంచి చెత్త సేకరణ విధిగా జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో శానిటేషన్, మలేరియా విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో మేయర్ పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోలు ప్రతినిత్యం ప్రతి ఇంటినుంచి చెత్త సేకరణ జరిగేలా చూడాలని, రోడ్డు మీద ఎక్కడ చెత్త కనపడకుండా చూస్తూ స్వచ్ఛ ఆటోల లాగ్‌బుక్ విధిగా నిర్వహించేలా చూడాలన్నారు. ముగురు కాల్వలను డిసిల్ట్ ఎప్పటికపుడు నిర్వహించాలన్నారు. దోమలు, లార్వాలను నియంత్రించడానికి ప్రణాళికా బద్ధంగా ఆయిల్ బాల్స్ వేయాలని మేయర్ సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్, బయాలజిస్టు మాధవరెడ్డి, శానిటరీ సూజర్‌వైజర్‌లు, సాంబయ్య, భాస్కర్, నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

## గ్రంధాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్



**ప్రభాతవార్త- సుబేదారి:** యువత అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజిజ్‌ఖాన్ తెలిపారు. హన్మకొండ జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజన ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా యువజన సంక్షేమ, క్రీడల శాఖ అధికారి గుగులోతు అశోక్‌కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్‌ఖాన్ హాజరై మాట్లాడుతూ భారతదేశం అత్యధిక యువజనాభ కలిగిన దేశమన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో యువత యొక్క పాత్ర అమోఘమైందని తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతి యువకులు చేసిన పోరాట ఫలితమే ఈ రోజు మనం స్వరాష్ట్రంలో జీవనాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ముఖ్యంగా మన తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతి ఒక్కరు తప్పకుండా ఆచరిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో ఉన్న శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి యువజన ఉత్సవాలు చాలా ఉపయోగపడుతాయన్నారు. మరొక ప్రత్యేక అతిథిగా హాజరైన జాతీయ యువజన అవార్డు గ్రహీత మండల పరుశురాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక నూతన యువజనపాల్సి న మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ, పట్టణ యువతీ యువకులను సాంస్కృతిక, క్రీడా రంగాల్లో రాణించడానికి ప్రత్యేకమైనటువంటి పాలసిని తీసుకొచ్చి వారిని అభివృద్ధి పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అవార్డు గ్రహిత గంగోజుల నరేష్, యువజన సంక్షేమ శాఖ సిబ్బంది నయీమ్, సుజన్, ఏవి.కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొడిమాల శ్రీనివాస్‌రావు, సిబ్బంది వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువతీ యువకులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

# మాజీ మంత్రి సత్యవతిని పరామర్శించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది



**కురవి,డిసెంబర్21,ప్రభాతవార్త** ఇటీవల మండలంలోని పెద్దతాండాలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సొదరుడు గుగులోతు కిషన్‌నాయక్ గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్‌రెడ్డి, ములుగు గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్‌లు గురువారం ఆమెను పరామర్శించారు. సంఘటనా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, శ్రీరాంనాయక్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:** కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కోవిడ్ ముందస్తు నియంత్రణ చర్యలపై వైద్య శాఖ అధికారులతో సమీక్షించారు. కోవిడ్ వ్యాప్తి చెందకుండా ప్రజలకు తీసుకోవాల్సి నర జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మే నెల నుంచి కోవిడ్ పాజిటీవ్ కేసులు నమోదు కాలేదన్నారు. ఇప్పుడు కోవిడ్ లక్షణాలున్న వారికి పరీక్షలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కోవిడ్ బెడ్స్ అందుబాటులో ఉన్నాయని, కోవిడ్ నియంత్రణకు డ్రగ్స్, ఆక్సీజన్, వెంటిలేటర్లు, పీపీఈ కిట్లు, మాస్కులు అందుబాటులో ఉంచాలని సూచించారు.